స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 263 * హైద్రాబాదు 8—10—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

వనపర్తి రోడ్ స్టేషన్ వద్ద 18 గూడ్సువాగన్లు పట్టాలు తప్పిన ప్రమాదం

హైద్రాబాద్, అక్టో 7

హైద్రాబాద్‌కు దాదాపు 100 మైళ్ళ దూరానఉన్న కురుమూర్తి-వనపర్తి రోడ్ స్టేషన్ల మధ్య ఒక గూడ్సు రైలుకు చెందిన 18 వాగన్‌లు గత రాత్రి 12-30 గంటల ప్రాంతంలో పట్టాలుతప్పి ప్రమాదమేర్పడింది. దీని వల్ల ఎవరూ గాయపడలేదుగాని సికింద్రాబాద్-ద్రోణాచలం మీటర్ గేజ్ సెక్షన్ మీద సరాసరి రైళ్ళ రాకపోకలు నేడు నిలిచిపోయాయి. బహుశా మార్గం రేపటికి బాగుకాగలదను కుంటున్నారు.

పడమటి వాగువై రాకట్టు ఆనకట్టకు ప్రారంభోత్సవం

ఖమ్మం జిల్లా మధిర తాలూకాకు, [illegible] సరిహద్దుల్లో [illegible] పడమటి వాగు [illegible] నీటి పారుదల మంత్రి శ్రీ [illegible] భోత్సవం జరిగింది. [illegible] ఆనకట్ట [illegible] వల్ల దాదాపు 1100 ఎకరాలకు నీరు [illegible] మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత [illegible]

సైన్స్‌రంగంలో వ్యక్తిత్వం సాధించవలసిందుకు ఏచూడం

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నగర న్యాయాలయ భవనాలకు 6 వ తేదీన శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. (ఎడమ నుండి కుడికి) ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా, రాష్ట్ర న్యాయమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు.

రాష్ట్రంలో తంతితపాల శాఖ కృషి సమీక్ష

తంతితపాల వ్యవహారాల సలహా సంఘం సమావేశం వివరాలు

హైదరాబాదు, అక్టోబర్ 7

ఆంధ్ర తంతి తపాల మండలం ఆంధ్రప్రదేశ్ తంతి తపాల మండలం అని మార్పు చేయాలన్న ప్రతిపాదనను తంతి తపాల వ్యవహారాల సలహా సంఘం అష్టమ సమావేశం నేడు ఆమోదించి సిఫార్సు చేసింది.

ఈ సంఘ సమావేశము ఈ ఉదయం పోస్టుమాస్టరు జనరల్ శ్రీ యం. వి. సారంగపాణి అధ్యక్షతన జరిగింది. ఇక మంచి ఈ సంఘము సమావేశాలు ఆరు నెలల కొకపారి జరగాలని నిర్ణయించబడింది.

శ్రీ సారంగపాణి ఈసంఘం కిందటి సమావేశము తర్వాత ఈ మండలంలో జరిగిన తంతి తపాల సౌకర్యాల విస్తరణను వివరించారు. సమీక్షాకాలంలో 886 కొత్త బ్రాంచి ఆఫీసులు ఏర్పాటు చేయబడ్డవి. వచ్చే ఆరునెలలలో మరో 465 బ్రాంచి కార్యాలయాలు నెలకొల్పాలన్న ప్రతిపాదన ఉన్నదనీ ఆయన వివరించారు. రోజువారీతపాల వస్తువుల బట్వాడా సౌకర్యము 283 గ్రామాలకు కల్పించారు. 990 బ్రాంచి ఆఫీసులలో సేవింగ్సు బ్యాంకు సౌకర్యాలు ఉన్నాయి. ఈ కింది ఆరు మార్గాలలో బస్సులలో టపాలు చేరవేసే ఏర్పాటు చేశారు: 1 హైద్రాబాదు - విజయవాడ, 2 తిరుపతి-రేణిగుంట, 3 దోణాచలం- అనంతపురం, 4 నిడదవోలు-నర్సాపురం, 5 పార్వతీపురం-పీరఘట్టం, 6 నెల్లకుర్తి-హనుమకొండ.

ఈ సమీక్షాకాలములో వివిధ జిల్లాలలో 16 చోట్ల కొత్తగా టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాలు ఏర్పాటైనాయి. ప్రస్తుతము ఉన్న టెలిఫోన్ సర్వీసును 20 ఎక్స్ఛేంజీలలో విస్తరింపచెయ్యడం, బొంబిలి, విజయవాడ, అనంతపురం పట్టణాలలో టంకి టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు కొత్తవి ఏర్పాటు చెయ్యడము ఉన్నవాటిని విస్తరింపచెయ్యడం జరిగింది.

విశాఖపట్నం, విజయవాడలలో ఆటో ఎక్స్ఛేంజీల నిర్మాణము పని చురుగ్గా సాగుతోంది. నెల్లూరు, నిజామాబాదు, తెనాలి, కాకినాడలతో సహా మరో ఏడుపట్టణాలలో ప్రధాన ఆటో ఎక్స్ఛేంజీలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. నిజామాబాదు, తెనాలి వంటి చోట్ల ఇందు నిమిత్తము రెవిన్యూ అధికారులు అనువైన స్థలాలు కేటాయించలేదు. ఇటువంటి చోట్ల ఈ ఎక్స్ఛేంజీల ఏర్పాటుకు మరి కొంత ఆలస్యం జరగవచ్చును. నెల్లూరు, మచిలీపట్టనం, కర్నూలు, సికింద్రాబాదు, నగరాల మధ్యకూడా టెలిఫోన్ సర్వీస్ ప్రారంభించారు. సికింద్రాబాదు, విజయవాడల మధ్య వి. ఎఫ్. టి. పద్ధతిన ఒక సర్వీసు త్వరలోనే ప్రారంభిస్తారు.

హైద్రాబాదులో జనరల్ పోస్టు ఆఫీసు కొరకు నూతన భవన నిర్మాణం మూడు లేదా రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదని ఆశిస్తున్నారు.

తపాలు బట్వాడాలో ఆలస్యము జరగకుండా చిరునామాలలో నగరంలోని జోనల్ సంఖ్యలను స్పష్టముగా ఉదాహరించి, చిరునామా వివరముగా స్పష్టముగా వ్రాసే విషయమై ఒక పోస్టలు ఉద్యోగి రచించిన "స్వయంకృతం" అనే నాటకాన్ని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ప్రసారము చేయనున్నది.

సిబ్బంది లోపాలను ప్రజలు అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని శ్రీ సారంగపాణి విజ్ఞప్తి చేశారు. ఈ కిది అధికార సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ కె. రమాపతిరావు, శ్రీ మాగంటి అంజిరెడ్డి, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, (ఎం. పి. లు) శ్రీ ఎం. సత్యనారాయణ (ఎం.ఎల్.సి.) శ్రీ టి. జి. కృష్ణమూర్తి (ఆదోని, ఆయిల్ సీడ్సు అండ్ ఆయిల్ ఎక్స్ఛేంజి లిమిటెడ్ కంపెనీ అధ్యక్షులు) శ్రీ జి. దశరథరామిరెడ్డి. (మచాసు మైకా అసోసియేషను కార్యదర్శి, గూడూరు), శ్రీ డి. రామమోహనరావు విశాఖపట్టణం), శ్రీ వాసుదేవనాయకు [ఎం.ఎల్.ఏ.] రాష్ట్ర ప్రభుత్వము తరఫున పి. డబ్ల్యు. డి. అధికారి.

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థుల్ని నిలుపరాదని సివిక్ బోర్డు నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 7

గుంటూరు మున్సిపాల్టీకి జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల్ని ఎవరినీ నిలుపరాదని ప్రదేశ్ సివిక్ బోర్డు ఈవేళ మీరహ్మదలీ ఖాన్ అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది.

ప్రస్తుతం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పి. సి. సి. అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య సివిక్ బోర్డు సమావేశానికి హాజరు కాలేక పోయారు.

ఎన్నిక చిహ్నాల ప్రత్యేకింపు

గోవా, డామన్, డయ్యూలలో

న్యూఢిల్లీ, అక్టో 7

గోవా, డామన్, డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతంలో శాసనసభా, పార్లమెంటరీ ఎన్నికలకు చిహ్నాలు ప్రత్యేకించేందుకుగాను కాంగ్రెసు, ఫ్రెంచి పాప్యులర్, మహారాష్ట్రవాదిగోమంటక్ అనే మూడు రాజకీయపార్టీలను ఎన్నికల కమిషను గుర్తించినట్లు అధికారిత్యా ప్రకటించారు. కాంగ్రెసుకు "కాడెద్దులు" చిహ్నాన్ని, ఫ్రెంచి పాప్యులరు పార్టీకి "ఏనుగు" చిహ్నాన్నీ, మహారాష్ట్రవాదిగోమంటక్ పార్టీకి "సింహం" చిహ్నాన్ని ప్రత్యేకించారు.

గోవాలో శాసనసభా పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఎన్నికలు యీ యేడాది డిసెంబరునెలలో జరుగనున్నాయి.

ఆంధ్ర తెలంగాణాల మున్సిపాల్టీల చట్టాలు

ఏకీకరణకు శాసనసభ వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదన

హైద్రాబాదు, అక్టో 7

అఖిల భారత వ్యవసాయ సర్విస్‌లో చేరడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది. నేడు రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఈ సంబంధంగా నిర్ణయం తీసుకొనబడింది.

ఆంధ్రప్రదేశ్ ఇదివరకే అఖిలభారత ఇంజనీరింగ్ మెడికల్ మరియు అటవీ సర్వీసులలో చేర నిర్ణయించింది.

అఖిలభారత స్థాయిలోగల మెడిసన్, ఇంజనీరింగ్, పశువైద్యం, వ్యవసాయం, గణితం, ఫిజిక్సు, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్సు, నేచరల్ సైన్స్ మరియు అర్టు సంస్థలందు పోస్టుగ్రాజుయేట్ విద్యాభ్యసనకై సాలీనా పదిస్కాలరుషిపులు ఇవ్వడానికి మంత్రి మండలి నిర్ణయించినది. పై సబ్జెక్టులలో అట్టి పోస్టుగ్రాజుయేట్ కోర్సులు మన రాష్ట్రంలో లేకుండా ఉండాలి. ఈ స్కాలరుషిపుల విలువ నెలకు రు.300 ఉంటుంది. ఇవి పది మాసాల కాలము ఇవ్వబడుతాయి. మెరిటు నుబట్టి అభ్యర్థులకు ఇవి ఇవ్వబడుతవి

నగరంలో శీతల గిడ్డంగి కేంద్రం

రెండువేల టన్నుల కోల్డు స్టోరేజి ప్లాంటు నిర్మాణానికి సెంట్రల్ వేర్ హౌసింగు కార్పొరేషన్‌కు ఒక ఎకరం స్థలాన్ని ఉచితంగా ఇవ్వ మంత్రి మండలి నిర్ణయించింది.

నవంబరు 9వ తేదీ నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర శాసనసభలో ఆంధ్ర తెలంగాణాల మున్సిపాలిటీ చట్టాల ఏకీకరణకు ఒక బిల్లును ప్రవేశపెట్టాలని గూడా మంత్రి మండలి నేడు నిర్ణయించింది.

ఎగ్జిబిషన్ సొసైటీకి కౌలు

మరో పది సంవత్సరాల కాలముకొరకు ఎగ్జిబిషన్ సొసైటీకి సాలీనా ఐదువేల రూపాయల కౌలుపై 26 ఎకరాల ఎగ్జిబిషన్ మైదానాన్ని కౌలు కివ్వడానికి గూడా మంత్రి మండలి నిర్ణయించింది.

కాన్పూరులో విద్యుత్తు నీటి సరఫరా కోత

కాన్పూరు, అక్టో 7

కాన్పూరు నగరములోని అన్ని వస్త్రపు మిల్లులకు, ఇతరపరిశ్రమలకూ నేటి నుండి విద్యుచ్ఛక్తి సప్లయిలో కోత అమలు జరుపబడింది. దీనితో పాటు మున్సిపాల్టీవారు నీటిసప్లయిని కూడా తగ్గించారు.

ఈ విద్యుత్తు, నీటి సరఫరాల కోత బహుశా 10 దినాలుండవచ్చునని భావించబడుతున్నది.

గవర్నర్ల వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 7

గవర్నర్ల వార్షిక సమావేశము 1963 అక్టోబరు 31, నవంబరు 1 వ తేదీలలో రాష్ట్రపతి భవనంలో జరుగుతుంది.

జాతీయ పరిశోధనా శాలలు ప్రభుత్వశాఖల్లాగా మారరాదు

ఉత్తమస్థాయి విజ్ఞానానికి, నూతన నిపుణులకు అవి స్థావరాలు కావాలని శ్రీనెహ్రూ

న్యూఢిల్లీ, అక్టోబరు 7

దేశములోని జాతీయ పరిశోధన శాలలు ఇతర శాస్త్రీయ సంస్థలూ ప్రభుత్వశాఖలవలె కాకుండా విజ్ఞానాన్ని స్థాయిని హెచ్చించుకొనే విధముగా వ్యవహరించాల్సిందని ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ 5వ భారతీయ సైన్సు కాంగ్రెసు మహాసభకు ప్రారంభోత్సవము జరుపుతూ అన్నారు.

"జాతీయ పరిశోధనశాలలు కొంతవరకు మంచి కృషినే సాగించాయి. కాని అన్నీ అలా జరువలేదు. కొన్ని పరిశోధనశాలలు 15, 16 సంవత్సరాలుగా పని చేసినా డైరెక్టరువంటి ఉన్నత పదవులకు అర్హులైన నిపుణుల కోసము ఇంకా వెతుక్కోవలసే వస్తున్నది. మనము మనకవసరమైన నిపుణులను తయారు చేసుకోవానికి శ్రద్ధ వహించడములేదో లేక మనం ఎన్నిక చేసుకొనే విధానములో లోపము ఉన్నదా? ఏ సంగతీ మీరు తేల్చాలి" అని ప్రధాని శ్రీ నెహ్రూ శాస్త్రజ్ఞులను కోరారు.

మనకు కూడా కావలసినంత మంది శాస్త్రజ్ఞులున్నారు, అందులో నిపుణులుకూడా ఎందరో ఉన్నారు. ఐనా బ్రిటన్‌లోని రాయల్ సొసైటీ వంటి సంస్థగాని ఇతర దేశాలలోని అకాడమీలవంటివిగాని మనకులేవు అనికూడా శ్రీ నెహ్రూ విమర్శించారు.

సాధారణముగా ప్రభుత్వశాఖలలో వయస్సు, సీనియారిటీ మొదలైనవి అన్నిటికన్న ప్రధాన పాత్ర వహిస్తుంటాయి. అలా కాకుండా పరిశోధనాలయాలలో తగు అర్హత గలిగిన వారిని సంస్థకు గ్రొత్తశోభ తేగలవారిని అధిపతులుగా ఏర్పాటు చేసుకోవాలి అని ప్రధాని శ్రీ నెహ్రూ కోరారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ శాస్త్రజ్ఞుడు యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం అధ్యక్షుడునగు డా॥ డి. ఎస్. కొఠారీ దేశంలో శాస్త్రీయ ప్రగతి స్థాపనకు తీసుకోవలసిన చర్యలను తన ప్రసంగంలో ప్రస్తావించారు.

యూనివర్సిటీలలో తగు శాస్త్ర విజ్ఞానం కలవారిని నియమించడము ద్వారా పోస్టుగ్రాడ్యుయేటు, పరిశోధనల స్థాయిలోనే పటిష్ఠం చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠ్య పుస్తకాలను, బోధనా పద్ధతిలోను హైస్కూల్ స్థాయిలోనే గొప్ప విప్లవం రావాలనీ వచ్చే ఐదేళ్లలో యూనివర్సిటీలపై వెచ్చించే మొత్తాన్ని రెట్టింపు చేయాలనీ డా॥ కొఠారీ అన్నారు.

నాల్గు దినాలు సాగే ఈ సైన్స్ కాంగ్రెసు మహాసభకు దేశం నలుమూలల నుండి శాస్త్రజ్ఞులు హాజరవుతున్నారు. వీరుకాక బ్రిటన్, అమెరికా, రష్యా, సింహళం, పాకిస్థాన్‌ల నుండి కూడా ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం ఢిల్లీ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్నది. వైస్ ఛాన్సలరు డా॥ సి. డి. దేశముఖ్ స్వాగతోపన్యాసమిచ్చారు.

టుంకును తొలగించాలని బ్రిటన్ కృషి?

ఇండోనీషియా ప్రచారానికి బ్రిటిష్ హైకమీషన్ ఖండన

కౌలాలంపూర్, అక్టో 7

మలేషియా ప్రధాని పదవి నుండి టుంకు అబ్దుల్ రహమాన్‌ను తొలగించడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నట్లు ఒక ఇండోనీషియా వార్తా పత్రిక ప్రచురించిన వార్తను ఇక్కడి బ్రిటిష్ హైకమీషన్ వర్గాలు పూర్తి నిరాధారమని ఖండించాయి.

పూనాలో నేపాల్ రాజదంపతులు

పూనా, అక్టో 7

నేపాల్ రాజు మహేంద్ర మరియు రాణి రత్న నిన్న సాయంత్రము బొంబాయి నుండి ఇక్కడికి వచ్చారు. రేపు వీరు గ్వాలియర్ వెళ్లుతారు.

రెండు రాజ్యాంగ సవరణ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

భారత రాజ్యాంగం 15వ సవరణ బిల్లుకూ, 16వ సవరణ బిల్లుకూ రాష్ట్రపతి ఆమోదము లభించింది.

ఈ రెండు బిల్లులను పార్లమెంటు ఈ సంవత్సరము మొదట్లో ఆమోదించింది. భారత రాజ్యాంగము 368 వ అధ్యాయములోని నిబంధన మేరకు ఈరెండు బిల్లులూ రాష్ట్ర శాసనసభల ఆమోదాన్నికూడ పొందాయి.

రాజ్యాంగము 15 వ సవరణ బిల్లులో హైకోర్టు న్యాయమూర్తుల విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడానికి అవకాశము కల్పించారు. యూనియన్ ప్రభుత్వం పై కేసులను విచారించే హక్కు హైకోర్టులకు ఇవ్వడంకు డ జరిగింది. ఇప్పటి వరకూ అట్టి అజ్ఞాయిపీ అధికారం ఒక్క పంజాబు హైకోర్టుకే ఉన్నది. మరొక ముఖ్య విషయము ప్రభుత్వోద్యోగులు అప్పీలు చేసుకోడానికి ఒకే అవకాశము ఇప్పుడు ఉంది. ఇంతకు ముందు రెండుసార్లు అప్పీలు చేసుకునే సౌకర్యము ఉండేది.

రాజ్యాంగం 16వ సవరణ బిల్లులో భారత యూనియనుయొక్క స్వాతంత్ర్యాన్నీ, సమగ్రతను శంకించేవారిపై పెనాల్టీ విధిస్తూ చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారము ఇవ్వబడింది.

16వ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదము లభించడముతో పార్లమెంటులో లేదా ఏదైనా రాష్ట్ర శాసనసభలో ఏదైనా ఒకస్థానం భర్తీ చేసేందుకు ఎన్నుకోబడే వ్యక్తి భారత రాజ్యాంగ చట్టంపట్ల పూర్తి విశ్వాసం భక్తిశ్రద్ధలు కలిగి ఉండగలననీ, భారత దేశ సార్వభౌమాధికారాన్నీ, దేశ సమగ్రతనూ కాపాడడానికి కృషి చెయ్యగలననీ ఇతర విషయాలలోపాటు ఎన్నికల సంఘము అధికారం ఇచ్చిన ఉద్యోగి సమక్షాన ప్రమాణము చేస్తేనే తప్ప అర్హుడుగా పరిగణించడానికి వీల్లేదని ఎన్నికల సంఘము తెలియచేసింది. రిటర్నింగ్ ఆఫీసరు సమక్షంలో ఇటువంటి ప్రమాణము చెయ్యాలనీ, రిటర్నింగ్ ఆఫీసర్లు అందరికీ ఎన్నికల సంఘము ఇందుకు అధికారం ఇచ్చిందనీ కూడా తెలియచేయబడింది.

బెల్‌గ్రేడ్‌లో వస్త్ర ప్రదర్శన

బెల్‌గ్రేడ్, అక్టో 7

వచ్చే ఆదివారం నుండి ఇక్కడ 9 దినాలుసాగే అంతర్జాతీయ వస్త్రప్రదర్శనలో భారతదేశం పాల్గొనున్నది.

ఈ ప్రదర్శన సందర్శంగా భారత దేశపు దుస్తులను ముఖ్యంగా నూలు వస్త్రాలను ధరించి నల్గురు యుగోస్లావ్ సుందరులు "ఫ్యాషెన్ పెరేడ్"లో పాల్గొంటారు.

1970 నాటికి ఇనుము ఎగుమతి హెచ్చింపు

మద్రాసు, అక్టోబరు 7

1970 నాటికి భారతదేశంనుండి ఇనుము ఎగుమతి 120 లక్షల టన్నులకు పెరుగుతుందని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ గోవిందనారాయణ ఇక్కడ ప్రకటించారు.

ఆయన విలేఖరులతో ప్రసంగిస్తూ గోవానుండి జరిగే ఎగుమతులు కాక 1962-63 లో 8.75 మిలియన్ టన్నులు ఇనుము ఎగుమతి అయినట్లు పేర్కొన్నారు. జైబిల్లాగనుల నుండి 4 మిలియన్ టన్నులు, ఒరిస్సాలో [illegible] కిరుబురు గనుల నుండి 2 మిలియన్ టన్నులు 1967 నాటికి జపాన్‌కు ఎగుమతి చేయనుకల్పించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

1964 సంవత్సరాంతానికి విశాఖపట్నంలోని తగు రీతిని అభివృద్ధిపరచ జడుతుందని కూడా శ్రీ గోవిందనారాయణ తెలిపారు.

బొగ్గారో కర్మాగారం ఏర్పాటైతే దానికి కావలసిన ఇనుము కిరుబురు గనుల నుండి సప్లయి అవుతుందనీ జైబిల్లా గనుల నుండి జపాన్‌కు ఎగుమతులు 6 మిలియను టన్నుల వరకూ నిర్వహించబడగలవనీ కూడా ఆయన అన్నారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు ఇప్పుడు ప్రాంక్‌ఫర్టు, ప్రేగ్‌లలో శాఖలున్నాయి. త్వరలో మాస్కోటోకియోల్లో ఏర్పాటు చేయబోతున్నారు.

పాకిస్థాన్ - రష్యా విమాన యాన ఒప్పందం

త్వరలో జెకోస్లోవేకియాతో కూడా

కరాచీ, అక్టో 7

పాకిస్థాన్ - రష్యా దేశాల మధ్య విమానయాన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారము పాకిస్థాన్ విమానాలు మాస్కోకు ఆవైపు ప్రదేశాలకూ ప్రయాణం చేయగలవు, అలాగే రష్యా విమానాలు కరాచీ తదితర ప్రదేశాలకురావచ్చు.

ఈ విమానయాన ఒప్పందము వచ్చే యేడాది ప్రారంభం నుండి అమల్లోకి వస్తుంది.

పాకిస్థాన్ ఇటీవలగానే చైనాతో ఒక విమానయాన ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే జెకోస్లోవేకియాతో ఇలాంటి ఒప్పందాన్నే కుదుర్చుకోబోతున్నది.

బస్సు వాగులో కూలి 5 గురి మృతి

సాంగ్లి, అక్టో 7

ఒక వాగు వెంబడి రోడ్డు ప్రక్కకు ప్రమాదం జరుగకుండా జాగ్రత్తై పాతిన రాళ్లకు ఢీకొని ఒక బస్సు వాగులో పడిన ప్రమాదంలో 5 గురు చనిపోయారు. 41 మంది గాయపడ్డారు. సాంగ్లికి 18 మైళ్ళదూరాన ఈ ప్రమాదం నిన్న సాయంత్రం జరిగింది. బస్సులో 59 మంది ప్రయాణికులున్నారు.

నేపాలో శ్రీ పట్నాయక్ పర్యటన

[illegible] అధికారులతో చర్చలు

లేజ్‌పూరు, అక్టో 7

ఒరిస్సా మాజీముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ నేపా సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి అక్కడి రక్షణ శాఖ అధికారులతో రక్షణపరిస్థితిని గురించి సమాలోచనలు జరిపారు.

శ్రీ పట్నాయక్ లేజ్‌పూరుకు గత శనివారము వచ్చారు.

హైకమాండు పై యు. పి. [illegible] ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టో 7

యు. పి. మంత్రులు [illegible] సమావేశములో తనకు స్వేచ్ఛ [illegible] వ్యవహరించే [illegible] లేదనీ టూ-కోస్ [illegible] యు [illegible] మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ కావించిన రిమార్కు పట్ల కాంగ్రెస్ హైకమాండు తీవ్ర విచారం వ్యక్తపరుస్తున్నది

శ్రీమతి సుచేతా అటు హైకమాండు మీద, రాష్ట్ర శాసన సభలోని భిన్న వర్గాల మీద కూడా ఆరోపణ చేసినట్లు భావించబడుతున్నది.

ఈ విషయంలో మాజీ యు. పి. మంత్రులు అలీ జహీర్, గోవింద సాహేలు నేడు మాజీ కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలిశారు. సాహే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను, శ్రీమతి ఇందిరా గాంధిని కూడా కలిశారు.

జాషువా కవి సన్మానం

గుంటూరు, అక్టో 7

ప్రముఖ కవి శ్రీ గుర్రం జాషువా తన నూతన కృతి "ముసాఫిరులు" అనుదానిని శాసన మండలి సభ్యులు శ్రీ ఎస్. మాలకొండారెడ్డికి అంకితమిచ్చారు.

అక్టోబరులో ఏకాదండయ్యపంతులు హాలులో జరిగిన సమావేశములో శ్రీ జాషువా 68 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని రు 1116లు బహూకరించబడ్డాయి. సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లెయ్య అధ్యక్షత వహించారు.



రాష్ట్ర గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ 6 వ తేదీన మీరాలం చెరువు వద్ద అధునాతన జంతు ప్రదర్శనశాల, ఉద్యానాలకు ప్రారంభోత్సవం కావించినప్పుడు అలంకరింపబడిన ఏనుగులు ఆయనకు పూలమాల వేశాయి. ముఖ్యమంత్రి, భవనాల శాఖ మంత్రి, అటవీ శాఖ మంత్రి మున్నగువారు కూడా "జూ" లో పర్యటించి విశేషాలు పరికించారు.

జైపూర్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశం

జైపూర్, అక్టో 7

నవంబరు 3,4 తేదీలలో జైపూర్‌లో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని జరిపించుటకు ఏర్పాటు చేయబడుతున్నాయి.

రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్ లాల్ సుఖాడియా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు హార్‌దేవ్ జోషితో ఈ సమావేశపు ఏర్పాట్లు గూర్చి కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి చంద్రకి చర్చించారు.

ఎల్లారెడ్డి తాలూకాలో పరిపంట నష్టం

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, అక్టో 7

ఎల్లారెడ్డి తాలూకాలో ఈకాలం వరివిపరీతంగా దెబ్బతిన్నది. వరి రకరకాల రోగములకు గురిఅయినది ఇట్టి రోగాలతో దాదాపు 10 వేల పయిన వరిపంట దెబ్బతిన్నదని రైతులు మా విలేఖరితో చెప్పారు.

వర్షం సరిఅయిన సమయంలో కురువక జిల్లాలోని అన్ని ప్రాంతములందు వరిపంట దెబ్బతిన్నది. నిజాంసాగర్ కాలువక్రింద ఉన్న బోధన్, జాన్స్‌వాడ, నిజామాబాద్ తాలూకాలోని భూములయందు వరిపంట ఇతరచోట్ల కన్న మెరుగగా ఉన్నదని తెలుస్తోంది.

6 వ సంయుక్త వారం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హీతో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితా ఛటర్జీ, లీలా చిట్నీస్, బాబులు, పద్మినీ ప్రియదర్శిని, ఆగ.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుడ్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి

మానవత్వపు విలువలను పరిపోషిస్తూ చక్కని హాస్యంతో నవులూరిస్తూ నిర్దిష్టమైన భక్తి, ప్రేమ, త్యాగాలను చిత్రించిన అత్యుత్తమ కానుక.

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి. దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

సంగీతం: పామర్తి.

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, రేలంగి, సూర్యకాంతం, ముక్కామలనేని, చదలవాడ, దంగర, బాలసరస్వతి, జయలక్ష్మి, సుజాత.

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీరామ-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ షష్ఠి ప 8-21 మృగశిర రా 9-32 తెవ 5-38 మొ:

(శాలివాహన శకము: 16-7-1885)

8-10-1963 మంగళ వారము

"బుద్ధిమంతుల తెరువునఁ
బోకయుత్పథప్రవర్తుల
నడచు పథంబు నందుఁ
జనుట విను మప్పటికిఁ
జూడఁ దనకుఁ జాల
నించి యుండు నాపద
యొనరించుఁ బిదప."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 అక్టోబరు-1963

మంగళ వారము

వైద్య, ఆరోగ్య సదుపాయాలు

—(o)—

ఆరోగ్యం బాగుంటేనే యెవరైనా బాగా పని చేయగలుగుతారు. అంతాపనిచేస్తేనే దేశం అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుంది అవును నిజమే; ఈమాటల్లో అభ్యంతరకరమూ, వివాదాస్పదమైన అంశమూ ఏదీలేదు. కాని ఆరోగ్యము యే విధముగా బాగుంటుంది? కేవలము ఆస్పత్రులపడకలసంఖ్యను పెంచడం వలననా లేక వివిధ వ్యాధులు వానివలన కలిగే బాధలు, నష్టాలు, కష్టాల గూర్చి ప్రచారంచేసి ఆ వ్యాధులు సోకకుండా నివారణ చేయడానికి అవసర విజ్ఞానాన్ని ప్రజలకు అందివ్వడం వలననా?

ఆరోగ్యపరిపోషణకు ఇవి అవసరము కావచ్చు; ఇందులో సందేహము లేదు. పెద్దలయిన మంత్రిపుంగవులు, ఇతరులు ఇంకా ఇట్టి అంశాలనే ఎన్నింటినైనా చెప్పవచ్చు. బలమైన పోషకాహారాన్ని, సమగ్రమైన ఆహారాన్ని తినాలని, పండ్లుఫలాలను వాడాలని, ఇండ్లను పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యప్రదముగా ఉంచుకోవాలని చెప్పవచ్చు ఇట్టి ఊకదంపుడు సలహాలు, ప్రసంగాలు నేడు పత్రికలలో ప్రతిరోజూ కోకొల్లలుగా లభిస్తుంటాయి.

ఈ మధ్య సికింద్రాబాద్ వస్త్ర వ్యాపారుల సంఘం తమ గుమస్తాలు, వారికుటుంబాలకై ఏర్పరచిన ఆస్పత్రికి ప్రారంభోత్సవము జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు వైద్య ఆరోగ్య సౌకర్యాల కల్పనకై తన సాలీనా రాబడిలో 9 శాతం ఖర్చు చేస్తున్నా పెరుగుతున్న అవసరాల తీర్చలేక పోతున్నదని అందువలన పరిశ్రమల యజమానులు, వ్యాపార వర్గాలు ఇట్టి ఆస్పత్రుల నిర్మాణము ద్వారా ప్రభుత్వభారాన్ని తగ్గించి ప్రజాభ్యుదయానికి నిర్మాణాత్మకముగా తోడ్పడవచ్చునని ముఖ్యమంత్రి వివరించారు. వాస్తవములో గూడ వ్యాపారస్తులు, ఉదారులగు ఇతరులు ఆస్పత్రుల నిర్మాణం ద్వారా ప్రజారోగ్య పరిపోషణకు సౌకర్యాల కల్పనలో కొంతవరకు తోడ్పడవచ్చును. కాని అంత మాత్రాననే సరిపోదు.

ఈరోజులలో ప్రభుత్వ ఆస్పత్రిలయందు చికిత్సా సౌకర్యాలు ఎంతచక్కగాఉన్నా యోసాధారణ ప్రజలకు బాగా అనుభవములో ఉన్న విషయమే, ఆస్పత్రులలో చేరే వారిలో ఏ శాతం వైకుంఠయాత్రి చేస్తుంటారో అయా వైద్యశాలల వారు నెలనెలా ప్రోగ్రెస్ రిపోర్టు ప్రచురించే ఏర్పాటును ప్రభుత్వంచేస్తే చాలా బాగుంటుంది. డాక్టర్లకు డబ్బు ముట్టచెప్పిన వారికో లేక పలుకుబడి అధికారులు ప్రాపకము ఉన్నవారికో తప్ప ఆస్పత్రులలో చికిత్సకై ప్రవేశం దొరకదు; అధవా దొరికినా రోగం బాగా ముదిరిన తరువాత అంతిమ ఘడియలలో తప్ప మున్ముందు కాదు. రోగి స్థితి ఎంత తీవ్రంగా ఉన్నాసరే ఆస్పత్రిలోచేర్చబడిన నాలుగైదు రోజుల తరువాతగాని వ్యాధిగ్రస్తునిపైచేయు వివిధ పరీక్షల రిపోర్టులు అందవు; అప్పుడుగాని వైద్య చికిత్స ప్రారంభంకాదు. ఈ లోగా రోగి ఇతర లోకానికి ప్రయాణం కట్టుతాడు. ఇట్టి సంఘటనలు మా దృష్టికి ఎన్నో వచ్చినవి

ప్రతి ఒక్కరూ దేశంకొరకు అవిచేయండి, ఇవి చేయండి అని చెప్పేవారు త్యాగాలు చేయండని ఉపన్యాసాలు దంచే వారే గాని పక్కెర, సిమెంటు, ఉక్కు లాంటి అవసర వస్తువులను కంట్రోలు ధరలకు ఇప్పించే మొనగాడు, ఆస్పత్రులందు అడ్మిషన్ ఇప్పించేనాథుడుగాని తమకు కాన్పించలేదని పత్రికలలో తాటికాయలంత అక్షరాలలో నాయకుల ప్రసంగాల ప్రచురించి అనవసర ప్రాధాన్యాన్ని సృష్టిస్తారని ఒకానొక పాఠకుడు వాపోయాడు. నిజం విచారించిన నేటి పరిస్థితి అదే విధముగా ఉన్నది. ఇట్టి ఆవేదనలోను, విమర్శలోను మాత్రం అతిశయోక్తి లేదు.

ప్రభుత్వం ప్రజలకు కల్పించే వైద్య సౌకర్యాల స్థాయి పెరిగి ప్రభుత్వ ఆస్పత్రులలో పరిస్థితి బాగుపడాలంటే ప్రభుత్వ ఆస్పత్రులందు పని చేసే డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకోకుండా నిషేధించడం అవసరం. అదికాక ఆయా డాక్టర్లు రోగుల పట్ల కారుణ్య భావముతో ప్రవర్తించేలా, ఎక్కువ శ్రద్ధతో చికిత్సచేసేలా చేయాలి. ప్రయివేటు వైద్యశాలల ఏర్పాటువల్ల వైద్య ఆరోగ్య సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ భారం కొంత తగ్గేమాట వాస్తవమైనా సాధారణ ప్రజలకు, బీదలకు ప్రభుత్వ వైద్యశాలలే అందుబాటులో ఉంటాయి; కావున అవి "యమలోకాన్ని" జ్ఞప్తికి తేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి సారధ్యం వహించే వారిపైన గలదు.

ఎడ్‌పల్లిలో ఎరువుల బ్లాక్ మార్కెట్

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, అక్టో 7

నిజామాబాద్‌లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎరువులపైన కంట్రోల్ తీసివేయబడినదనీ, రైతులు అవసరమున్నంతఇష్టమున్నఎరువులను కొనవచ్చుననీ ప్రకటించినారు.

ఈమధ్య ఎడ్‌పల్లి గోదామునకు చుట్టుపక్కల రైతులు ఎరువులు కావలయుననివెళ్ళి గోదాము ఇన్‌చార్జుకు అడుగగా లేదని జవాబు చెప్పడట. అమాయక రైతులు సమితి ద్వారా ఇచ్చిన కూపనులను చూపించగా ఆ గోదాము ఇన్‌చార్జు కోపనుల ఇంటికి వెళ్ళి పొగవేసుకొండనీ జవాబు చెప్పినట్లు రైతులద్వారా తెలుస్తున్నది. ఈ గోదాములో ఎరువులున్నవని కూడా తెల్సినది. బ్లాక్ మార్కెట్‌లో ఈ గోదాము అధికారులు 42 రూపాయలకు ఒకబస్తా అమోనియా అమ్ముచున్నారని వార్తలు అందుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరపైన ఎరువులు లభించునట్లు చూడవలయునని రైతులు ప్రభుత్వమును అభ్యర్థిస్తూ ఉన్నారు.

అవసరం తీరినతర్వాత యు.ఎస్. ఆయుధాలు వాపస్

భారతదేశం ఇవ్వాలనే షర్తుకలదని జేమ్స్‌గ్రాంట్ వెల్లడి

వాషింగ్‌టన్ అక్టో 7

చైనాకు వ్యతిరేకముగా వాడటానికై భారతదేశానికి ఇస్తున్న ఆయుధాలను, ఆదేశానికి వాని అవసరంతీరినతరువాత వైట్ స్టేట్సుకు వాపసుచేయాల్సి పరిఉంటుందని యు. ఎస్. డిప్యూటీ అసిస్టెంట్ సెక్రెటరీఆఫ్ స్టేట్ జేమ్స్‌గ్రాంట్ కాంగ్రెస్ కమిటీకి తెలిపారు. కాంగ్రెస్ సభ్యులొకరు ఈ ఆయుధాలను కాశ్మీర్ వివాద సందర్భంగా భారతదేశం పాకిస్తాన్‌పై ఉపయోగించే అవకాశం గలదా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

భారతదేశం ఈఆయుధాల కమ్యూనిస్టుచైనాకువ్యతిరేకముగా వాడుతానని హామీ ఇవడమే కాక వానిఅవసరం తీరినతర్వాత వాపస్ ఇచ్చే షర్తుగూడా ఉన్నదని జేమ్స్‌గ్రాంట్ తెలిపారు.

చైనాకు ఇండియాతోగల సరిహద్దు వివాదాన్ని పరిష్కరించు కోవాలనే ఉద్దేశ్యం ఏమాత్రంలేదు. ఒక వేళ ఆ విధంగాజరుగుతుందనితలచినా భారత-చైనా వివాదం దీర్ఘకాలిక మైనదే కాని త్వరలో ముగిసేది కాదు అని గూడా వీరుఅభిప్రాయ పడినారు.

ముజాహితాపురం పాఠశాల పోషకుల సంఘ ఎన్నికలు

పర్గి, అక్టో 7

ముజాహితాపురం మాధ్యమిక పాఠశాల అభివృద్ధి నిమిత్తం పోషకుల సంఘ సభ్యుల ఎన్నికలు శ్రీ కె. బలరాంగుప్త - ఉపాధ్యక్షుడు పంచాయతీ సమితి పర్గి-అధ్యక్షతన జరిగినవి. ఈ క్రింది విధముగా 1963-64 సం॥ కొరకై ఎన్నికైరి:

అధ్యక్షుడు- శ్రీ జి. మనోహరరావు, జిల్లా విద్యాశాఖాధికారి. హై. జిల్లా, ఉపాధ్యక్షుడు- శ్రీ కె. బలరాంగుప్త, బి.కాం, ఉపాధ్యక్షుడు పంచాయతీ సమితి పర్గి. కార్యదర్శి-శ్రీ ఓ. వెంకట రాములు - ప్ర. ఉ.-సభ్యులు: నరసింహులు, తిమన్నాచార్యులు, ఉప్పుబసప్ప, మూలరాములు, హన్మంతరావు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో తోడ్పడానికి వివిధ గ్రామాల నుండి ఇతర సభ్యులను కూడ ఎన్నుకొనడము జరిగినది:

బాలకిష్టయ్య-ఎంకెపల్లి, సయ్యద్ జలాల్ - గాలిగూడెం, జాఫర్ అలీ-ఎల్కెచర్ల, రామచంద్రారెడ్డి- సయ్యదుపల్లి, నిజామొద్దీన్ - ముజాహితాపురం, చంద్రయ్య-మైలారం.

సభకు హాజరైనటువంటి ప్రముఖులకు శ్రీరామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపిరి.

గ్రామోద్యోగుల కోరికలు తీర్చడానికి ప్రభుత్వ కృషి: అనంతరామన్

(గోలకొండ పత్రిక విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 7

"గ్రామోద్యోగుల కోరికలను ఆంధ్రప్రభుత్వము సానుభూతిగా పరిశీలిస్తున్నదని, అయితే అత్యవసర పరిస్థితులదృష్ట్యా కొంత ఆలస్యము జరుగవచ్చునని అందువల్ల గ్రామోద్యోగులు కాస్త ఓపిక పట్టాలని" రిపెన్యూబోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ కె. ఎల్. అనంతరామన్ రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభను ప్రారంభిస్తూ పై విధంగా తెల్పారు.

రిపెన్యూబోర్డు ప్రధాన సభ్యులు తమకు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ శిస్తువసూళ్ళలో ఆలస్యముచేసిన గ్రామోద్యోగులకు ప్రభుత్వము కాస్త హెచ్చరిక చేసినదే గాని, చాలమందిని ఉద్యోగము నుండి తొలగించబడలేదు. గ్రామోద్యోగుల కోర్కెలను రాష్ట్రస్థాయిలోపరిశీలించవలసి వున్నది; అందులో గౌరవప్రదమయిన గ్రామ మునసబులకు లోటు రాకుండా చట్టవిరుద్ధము లేకుండా. అటు రైతాంగానికి బరువుగాకుండా పరిశీలిస్తున్నదని, అందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, రివెన్యూ మంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి చాల శ్రద్ధ చూపుతున్నారని" తెలిపారు.

"అనాదినుండి గ్రామోద్యోగులుంటున్నారని వారిని పంచాయతీ బోర్డులలో ఉద్యోగులుగా నియమించకుండా ఎక్సు అఫీషియో సభ్యులుగా నామినేట్ చేయాలని, గ్రామోద్యోగులు కేవలం వేతనాలకోసం తమ ఉద్యోగం చేయడం లేదని, రిపెన్యూశిస్తు వసూళ్ళలో ప్రభుత్వానికి పునాదిగా పనిచేస్తున్నారని అలాంటప్పుడు ప్రభుత్వం పరిశీలించాలన్నారు.

వరంగల్ సినిమా వర్కర్ల ఎన్నికలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

వరంగల్, అక్టోబర్ 7

సినిమా వర్కర్లంతా సమష్టిగా వ్యవహరిస్తేనే కావి వారి కోర్కెలు సమస్యలు తీరవని. వర్కర్ల సమష్టిత్వాన్ని విచ్ఛిన్నం చేసే స్వార్థపరుల కుట్రలకు, కూహకాలకు వర్కర్లు లొంగిపోకూడదని శ్రీ యల్. గండయ్య తమను ఏకగ్రీవంగా అధ్యక్షస్థానానికి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతల వెల్లడిస్తూ కోరారు.

స్థానిక సినిమా వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో జరిగింది. దాదాపు 70 మంది వర్కర్లు థియేటర్లనుండి పాల్గొన్నారు. స్త్రీలుకూడా తమ ఓటు హక్కును ఉపయోగించుకోటానికి గాను సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశ ప్రారంభంలో ప్రధాన కార్యదర్శి శ్రీ గట్టెపల్లి, చంద్రశేఖరం నివేదికను సభముందు వుంచుతూ గత సంవత్సరం సినిమా వర్కర్లకు కనీస వేతనాలు అమలు జరిగినప్పటినుండి మేనేజుమెంటు అవలంబించిన విచిత్ర వైఖరిని యూనియన్ ఛేధించి అన్ని థియేటర్లలో కనీస వేతనాలు అమలుపరిపించినదికాగాఅంతకు ప్రకితము మాట్నీల బత్తాలను కూడా ఒకటి రెండు థియేటర్లలోతప్ప అన్ని థియేటర్లలో ఇచ్చే ఏర్పాట్లు జర్గాయి.

1963-64 సంవత్సరానికి అధ్యక్షునిగాఎన్నుకొన్నవ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల సర్వసభ్య సమావేశానికి ప్రముఖ గుమాస్తా నాయకులు శ్రీ మడిపెల్లి కొమురయ్యగారిని అధ్యక్షస్థానాన్ని స్వీకరించవలసినదిగా కోరారు.

శ్రీ మడిపెల్లి కొమురయ్య, తమ అధ్యక్షోపన్యాసంలో వర్కర్ల ఐక్యతే వర్కర్ల సమస్యలు పరిష్కారానికి శ్రీరామరక్షగా వుంటుందని, స్వార్థపరులు, మేనేజుమెంటు ఏజంట్లు వర్కర్ల నాయకత్వం పేరుతో వర్కర్లను కూడగట్టుకోవటంవల్ల తమ అసమ్మతిని వ్యక్తపరుస్తూ అలాంటి వారికి యూనియన్‌లో స్థానం ఇవ్వరాదన్నారు.

1963-64 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నుకొని ఎన్నికల విశిష్టతలను బాటాలన్నారు.

శ్రీ సముద్రాల మధుసూదన్ తమ ప్రసంగంలో శ్రీరామచంద్రస్వామి సమక్షంలో జరుగుతున్న ఈ ఎన్నికలు వ్యాయబద్ధంగాను, ధర్మబద్ధంగాను జరుగుతాయని, అధ్యక్షులుగా శ్రీ యల్. గండయ్య (మున్సిపల్ కౌన్సిలర్) గార్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని, వర్కర్సు యూనియన్‌ను పటిష్టం చేసుకుందాం, వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈ దేవదేవుని సమక్షంలో ప్రతిజ్ఞతీసుకుందామన్నారు.

శ్రీ ఎ. జనార్ధన్‌రావు (జి. ఆర్) తమ ప్రసంగంలో సినిమా వర్కర్స్ యూనియన్ గత సంవత్సరం సాధించిన ప్రగతి, వర్కర్లకు సంతృప్తి నిచ్చిన కారణంగానే ఏపదిమందో తప్ప మిగతా సభ్యులంతా హాజరైనారు. ఇదేనిదర్శనం అన్నారు. అధ్యక్షులుగా శ్రీ యల్. గండయ్యను ఎన్నుకొని మన సంస్థను సుదృఢం చేసుకుదామన్నారు. శ్రీ ఎల్. గండయ్య (మున్సిపల్ కౌన్సిలర్) గారు తమను ఏకగ్రీవంగా అధ్యక్ష స్థానానికి ఎన్నుకున్నందుకు వర్కర్లకు కృతజ్ఞతల వెల్లడి చారు. ఆయన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

అయిన దానికి, కానిదానికి వర్కర్లనుండి చందాలు వసూలుచేసి జల్సాగా తిరగటం నాకు చేతకాదు. నాశక్తివంచన లేకుండా మీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాను. మీరంతా ఏకంగా, ఐక్యంగా వుంటేనే నేను పనినైనా సాధించగలుగుతాను. చెయ్యి ఆడితేనేకాని డొక్కాడదని మీ పట్ల థియేటర్ల యజమానులు అవలంబించే మొరటుతనాన్ని వారు విసర్జించాలి. సుహృద్భావ వాతావరణంలో గాంధీజీ సూత్రాలపై మన సమస్యలను మనం సాధించుకుందాం ఆంధ్రదేశ్‌లో ఉత్తమమైన సంస్థగా మన యూనియన్‌ను తీర్చిదిద్దుకుదామన్నారు.

ఆ తర్వాత ఎన్నికలు ఏకగ్రీవంగా సభ్యుల కళాళతోధ్వనులతో జరిగి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ యల్ గండయ్య, ఉపాధ్యక్షులు శ్రీ సముద్రాల మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. చంద్రశేఖరం, కార్యదర్శి శ్రీ ఎ. జనార్ధన్‌రావు, ఆర్గనైజర్ శ్రీ వి.

నల్లగొండలో వన్యమృగ సంరక్షణ వారం

నల్లగొండ, అక్టో 7

నల్లగొండలో అక్టోబరు 9వ తేదీన "వన్యమృగ సంరక్షణ వారం" వైభవంగా జరిగినది. కలెక్టర్ శ్రీ కె. బి. లాల్ అధ్యక్షత వహించారు. ఈ పట్టణంలో డిక్లరేషను తీయబడినది.

వన్యమృగాల ప్రాముఖ్యమును వివరిస్తూ శ్రీ కె. బి. లాల్ ప్రసంగించారు. వీటిని సంరక్షించవలసిన అవశ్యకత ఎంతో ఉందనీ, లేనిచో అవి అదృశ్యం కావలవని అన్నారు. వన్యమృగాలవేటను నిరోధించాలని పేర్కొన్నారు. డివిజినల్ ఫారెస్టు ఆఫీసర్ శ్రీ ఎం.ఎ. కుద్దూస్ సదస్యులకు స్వాగతం చెప్పారు. నల్లగొండలో వన్యమృగాల సంఖ్య చాలా తక్కువనీ, అటవీ ప్రాంతం ఎక్కువగా లేదని అన్నారు.

శ్రీయుతులు పి. వి. రంగారావు, టి. వెంకట నారాయణ, సి. హెచ్. శంకరరావు, కె. చిన వెంకట రామారావు కూడా మాట్లాడారు. ఫారెస్టు రేంజర్ శ్రీ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

దేవరకొండ మార్కెటింగ్ సొసైటి మహాసభ

దేవరకొండ, అక్టో 7

దేవరకొండ మార్కెటింగ్ సొసైటి 20 వ వార్షిక మహాసభ శ్రీ కొండలురావు అడ్వొకేటు అధ్యక్షతన సిల్వర్ జూబిలీ క్లబ్ దేవరకొండలో జరిగినది. సాలాన రిపోర్టు మరియు బజ్జెటు ఏకగ్రీవముగా మంజూరు కాబడినది.

బైలాజు ప్రకారం ఏగురు మెంబర్లుగా, అధ్యక్షులుగా శ్రీ కొండలురావును ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి. మొత్తము ఖర్చులు పోగా సుమారు రూ. 6,000 మునాఫా 1962-63 సం॥ వచ్చినది.

అఖరులో శ్రీ గురూజి సెక్రటరీ సభలో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెల్పుచు నల్లగొండ జిల్లాలో ఈ సంఘము చాలా అభివృద్ధి, ప్రాముఖ్యము వహించినదనిరి. ఎరువులు ఇతర అవసరమైన వస్తువులు రైతులకు సకాలమునకు అందుబాటు చేయుచున్నదని చెప్పిరి. విందు తర్వాత సభ ముగింపబడెను

సంగారెడ్డి బహుళార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థి ఎన్నికలు

సంగారెడ్డి, అక్టో 7

సంగారెడ్డి విద్యార్థి యెన్నికలు జరిగినవి. విద్యార్థి సంఘ పక్షమున శ్రీ కె. భూమయ్య ఏకగ్రీవముగా యెన్నుకోబడిరి. విద్యార్థి సంఘ పక్షమున ఆరుపక్షాల బ్రహ్మాండమయినబహిరంగ సమావేశమున కధ్యక్షత శ్రీ కృష్ణమాచారి వహించిరి. శ్రీ బాగారెడ్డి జిల్లా పరిషత్ వైర్‌మన్ విద్యార్థుల క్రమశిక్షణ, విద్యార్థి యూనియన్ విద్యార్థుల ఉత్తమాచరణ ఆదర్శవంతముగాగానుండవలయుననియు, పరీక్షల్లో వెగ్గుట కనువగు ప్రయత్నము, వాత, చదువుటలో చూపవలెననియు తాము చదువుచున్న బడికి మంచి కీర్తి తేవలెననియు దేశరక్షణకనువగు మానసిక శారీరక సంబంధ విధానములగు కార్యక్రమములందు విద్యార్థులు శ్రద్ధబూనవలెనియు కుటుంబ, వ్యవసాయ యభివృద్ధియందు యాసక్తి చూపవలెనియు దీర్ఘోపన్యాసముగావించినయనంతరము అధ్యక్షులు కృష్ణమాచార్యులు తన అధ్యక్షత కవకాశము గలిగించిన గురుతరవిధానమున మాట్లాడుతు దేశమున నెలకొనియున్న ప్రస్తుతవాతావరణము పట్ల మాట్లాడిరి. శ్రీ విన్నయ్య ఉపాధ్యాయులుగారు వైదిక కార్యనిర్వాహకులుగా విద్యార్థుల పట్ల ఆసక్తిని జూపిరి. అనంతరం బాగారెడ్డి విద్యార్థులకు బహుమతులు పంచిరి. పిమ్మట విద్యార్థుల పట్ల సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడెను.

రఘుపతిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

కల్వకుర్తి, అక్టో 7

రఘుపతిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గానికి ఈ క్రింతివారు ఎన్నికైనారు:

దుద్దుఎల్లయ్య-అధ్యక్షులు, చిక్కొండ్ల లింగయ్య-కార్యదర్శి, చిక్కొండ్ల పెద్దోళ్ళ బచ్చన్న-ఉపాధ్యక్షులు, జెల్లె చిన్నయ్య - కోశాధిపతి. సభ్యులు: కొప్పునూరి గోపయ్య, మ్యాకల ఎక్కయ్య, కెంగురిమల్లయ్య, క్యామ బాలయ్య, బోడ పెద్దబాలయ్య, నెట్ట ఎల్లప్ప, బోడ బాలయ్య.

రాజమౌళి, ఫకీర్ మహమ్మద్, కోశాధిపతి శ్రీ ఆర్. నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు కాజా మియా, సాయబుసేన్, వి. యాదగిరి, జె. నర్సయ్య, కె. కిశోర్ దత్తు [హైదరాబాదు] ఆ తరువాత దేవుని తీర్థ ప్రసాదాల స్వీకరణ తర్వాత సమావేశం సమాప్తమైనది.

బెంగ్లూర్-మద్రాసు మెయిలుకు స్వల్ప ప్రమాదం

28 మంది ప్రయాణికులకు కొద్దిగా గాయాలు

మద్రాస్, అక్టో 7

దక్షిణ రైల్వే పైగలపాట్పాడి ఆర్కోణం సెక్షన్‌పై చిట్టేరి స్టేషన్ యార్డుపై ఆగి ఉన్న గూడ్సుబండి వెనుక భాగాన్ని బెంగ్లూరు - మద్రాస్ మెయిలు గ్రుద్దుకొనడంవల్ల అందులో గల ప్రయాణీకులలో 28 మందికి స్వల్ప గాయాలు తగిలినవి, ఈ సంఘటన ఈ తెల్లవారుజాము 4-25 నిముషాలకు జరిగింది.

గూడ్సుబండి బ్రేకు వ్యానులోగల గార్డుకు తీవ్రమైన గాయాలు తగిలి పెరంబూర్ రైల్వే ఆస్పత్రిలో చేర్చబడినారు. స్వల్ప గాయాలు తగిలిన రైలు ప్రయాణీకులకు రైల్వే డాక్టర్లు చికిత్స చేశారు. సంఘటన ఫలితంగా బెంగ్లూరు మద్రాస్ మెయిలు నాల్గుగంటలసేపు ఆగినది.

కాశ్మీరుభూకంపంలో నష్టపడినవారికి 3వేల పౌండ్ల సహాయ

లండన్, అక్టో 7

కాశ్మీరులో ఇటీవల సంభవించిన భూకంపంలో నష్టపడినవారి సహాయానికి పౌ 3,000 లను మంజూరుచేసినది. ఆక్స్‌ఫర్డులోని ఇమామబాడీతుల సహాయ సంఘం, సహాయకార్యక్రమాలను కాథలిక్ రిలీఫ్ సర్విస్ నిర్వహించుతుంది.

ఇందు కొంత మొత్తమును జారములాలోని సెయింట్ జోసఫ్స్ హాస్పిటల్ రెవరెండ్ మదర్ సుసీరియర్‌కు ఇప్పటికే పంపినారు. ఆమె కృతజ్ఞతను తెలియజేసినారు. ఆహార పదార్థములనూ, వంట నూనె, కాశ్మీరీ టినీ భూకంపంలో నష్టపడినవారికి సప్లయ్ చేసినారు అడబ్బుతో.

భూకంపంలో ఇండ్లు-వాకిళ్ళు కోల్పోయినవారికి సహాయం అందచేయడానికని ఇంతకు ముందెన్నడూ తాము వెళ్ళి ఉండని మిరిపుల్, హండిజామ్‌వరకూ వెళ్ళినారు. మతప్రచారకులు పాఠశాల ఆవరణలలో జరుగుతున్నది ఈ సహాయం పంపిణీ.

అస్సాంలోని నేగాంగ్ జిల్లాలో వరద బాధితుల సహాయానికి యింకో పౌ 5,000 లు పంపినది. ఆక్స్‌ఫాయ్ ఈ డబ్బుతో ఒక్క కేంద్రంలోనే 170 మణుగుల బియ్యం ఇంతవరకూ పంపిణీ చేసినారు వరదబాధితులకు.

కాశ్మీర్ జాతీయ మహాసభ

కాంగ్రెసు ప్రోత్సహిస్తూ ఉండగలదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

శ్రీనగరు, అక్టోబరు 7

జమ్మూ కాశ్మీరులో జాతీయ మహాసభ మినహా మరే సంస్థను భారత జాతీయ కాంగ్రెసు ప్రోత్సహించజాలదని ప్రధాని నెహ్రూ తెలిపినటుల తెలుస్తున్నది. కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షులు బక్షీ గులామ్ మహ్మదుకు ఈ మధ్య ప్రధాని ఒక లేఖను వ్రాశారని అందు కాశ్మీరులో నేషనల్ కాంగ్రెసు అనేపేర ఏదైనా సంస్థ ఏర్పడినా సరే దానినికాంగ్రెసు ప్రోత్సహించదని స్పష్టంచేశారని తెలుస్తున్నది.

దేవరకొండ చేనేత సహకార మహాసభ

దేవరకొండ, అక్టోబరు 7

దేవరకొండ చేనేత సహకారసంఘ 14వ వార్షిక మహాసభ శ్రీ శిలువేరు సాంబయ్య అధ్యక్షతన జరిగినది. శ్రీ కొండా లక్ష్మన్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు సభను ప్రారంభించారు. శ్రీ యం. కొండల్‌రావు; టాకా అధ్యక్షులు: అశ్వత్థనారాయణ డిప్యూటీరిజిస్ట్రార్: గణేశ్వర సిద్ధాంతి: చేనేత కాంగ్రెసు అధ్యక్షులు నల్లగొండ: గురం మల్లయ్య మాచర్ల: ఉపన్యసించారు. కార్యదర్శి నివేదిక, బ్యాలన్స్‌షీటు, బజ్జెట్ ఏకగ్రీవముగా ఆమోదించబడినది. శిలువేరు సాంబయ్య అధ్యక్షులు; పున్నముత్యాలు: ఉపాధ్యక్షులు: పులిజాల సత్తయ్య కార్యదర్శి; డాక్టరు పెదమల్లయ్య: కోశాధికారి: మరి-7గురు సభ్యులు ఎన్నికైనారు. కార్యకర్తలకు 1962-63కు ఒక నెలవేతనము బోనసుగాఇచ్చుటకు, 1962-63 లో నేయబడిన పారిశ్రామికులకు 2 వేల రూపాయలు కూళ్ళపై పంపిణీ చేయుటకు. పారిశ్రామికుల నుండి రూపాయికి అణాచొప్పున తీసుకొన్న "త్రిప్పుఘడు"కు తిరిగి ఒక అణా ప్రభుత్వము ఇచ్చుటకు ఏకగ్రీవముగా తీర్మానించబడినది. శ్రీ పులిజాల సత్తయ్య కార్యదర్శి వందనసమర్పణ చేశారు.

అంతారెడ్డిగూడ పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

చౌటు

14 వ వారం!

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి

పుంజీపాట

ప్రభాత్ & అజంతా

ప్రతిరోజు 2-45, 6-00 & 9-30 గం.

నేటి రాత్రి

అలంకార్ చిత్రా (హైద్రాబాద్) సమర్పించు:

నాగదేవత

—తెలుగు—

రీగల్ సెలెక్టు

ఖైరతాబాద్ బొలారం

ఆటలు: 6-15, 9-30

—ఉషా ఫిలిమ్స్ విడుదల.

8వ సంయుక్త వారం!

ఉత్తమ హాస్య రస చిత్రం

సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: మమ్మికపూర్, సైరాబాను, లలితాపావర్, మోహన్ ఛోటి, టున్ టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్

సంగీతం: బప్పీలాహిరీ & ఆనంద్ జీ

తపాలశోక్ - హైదరాబాద్

శాయ్‌టాకీస్ - బొలారం

ఆటలు: 8-15, 6-30, 9-30

—రమేశ్ ఫిలిమ్స్ విడుదల



హైదరాబాద్-ఎ

బుధవారం అక్టోబరు 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఎమ్. వెంకటరావు:వీణ, 7-45 కె. డి. కటీకర్ ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు: 8-30 క్షేత్రయ్య పదాలు: 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళసమాజం, 1-30 కె.డి. కటీకర్; ఖయాల్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ లోతలకు; 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్: 8-00 విషవలయాలు నాటిక రచన, నండూరి విఠల్, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 రవీంద్రగీతాలు బృందగానం 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రక్షణ శాస్త్రీయ పరిశోధనపై చర్చ, 9-50 అజంతా నాటిక (హిందీ) రచన:రామమూర్తి "రేణు", 10-15 కె. డి. కటీకర్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఎమ్. వెంకటరావు:వీణ, 7-45 కె. డి. కటీకర్ ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు: 8-30 క్షేత్రయ్య పదాలు: 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళసమాజం, 1-30 కె.డి. కటీకర్; ఖయాల్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ లోతలకు; 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్: 8-00 విషవలయాలు నాటిక రచన, నండూరి విఠల్, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 రవీంద్రగీతాలు బృందగానం 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రక్షణ శాస్త్రీయ పరిశోధనపై చర్చ, 9-50 అజంతా నాటిక (హిందీ) రచన:రామమూర్తి "రేణు", 10-15 కె. డి. కటీకర్: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

28 వ వారం

బసంత్

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

రాజరాజేశ్వరి - వరంగల్

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

నాగేశ్వరి టాకీస్

కొత్తగూడెం

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైద్రాబాదు మాత్రమే)

42.02 మీ (7140 సైకిలో)

మ॥ 12-10 లయవిన్యాసం, 2-00 వాతావరణసూచన, ఎమ్. వెంకటరావు:వీణ, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 క్షేత్రయ్య పదములు: 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 టి.ఆర్. మహాలింగం: వేణువు, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: (హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 సి. వి. మాలతి: వీణ, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు హైద్రాబాదు నుండి రిలే, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం. 11-40 ఉన్నత పాఠశాలలకు, (హైద్రాబాద్ నుండి రిలే), 12-10 భారతదేశం: చైనా భూతం, 12-20 గానసుధ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 ఫిల్మ్ సంగీతము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వక్తి పుకార్ నాటిక హిందీ, 7-45 రణదుందుభి సంగీత రూపకం 8-00 నాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 వాద్య బృందము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 మణిమాల, 9-30 రక్షణ శాస్త్రీయ పరిశోధనపై చర్చ 9-50 లలిత సంగీతం, ఎస్.వి.గోవిందాచారి, 10-00 చల్లపల్లి కృష్ణమూర్తి, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

భీమాపట్ల గ్రామీణ ప్రజల దృక్పథం

ఖమ్మం, అక్టోబరు 7

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు భీమా దృక్పథులవుతున్నారని హైద్రాబాదు ఎల్. ఐ. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ బి. రాము ఇటీవల మధిర సందర్శించినప్పుడు అన్నారు.

నక్షత్ర సమూహాలు ఎలా ఏర్పడుతున్నాయి?

ఖగోళంలో వుండే గ్రహాలు, నక్షత్రాలు మొదలైన వాటి ఉత్పత్తిని, పరిణామాన్ని గురించిన శాస్త్రం ఇటీవలి కాలంలో ఎంతో అభివృద్ధి చెందింది.

నక్షత్రాలు ఏర్పడే విధానం ఇంకా కొనసాగుతూనే వుందని, అవి గుంపులు గుంపులుగా ఏర్పడుతూనే వున్నాయనీ, నమ్మడానికిప్పుడు చాలా ఆధారాలున్నాయి. అయినప్పటికీ, నక్షత్రాలు దేనితో అయితే ఏర్పడుతున్నాయో, ఆప్రోటోస్టెల్లార్ పదార్థాన్ని గురించి మాత్రం ఇంకా ఇదమిద్ధమని తేలలేదు.

సోవియట్ యూనియన్‌లోని, ఇతర దేశాలలోని శాస్త్రజ్ఞులు చాలామంది ఈ గ్రహాలు, నక్షత్రాలు మొదలగునవి ప్రధానముగా వాయువుతోను, దుమ్ముతో నూ ఏర్పడుతున్నాయనే అంటున్నారు.

కాని ఇటీవల జరిగిన పరిశోధనలనుబట్టి అది సరికాదనిపిస్తోంది. ముఖ్యంగా పైసిద్ధాంతం, గగనసీమలో నక్షత్ర సమూహాలు ఇది వరకటి కంటె ఎక్కువ అవుతున్నాయన్న విషయానికి సమాధానం చెప్పలేక పోతోంది.

కొత్త నక్షత్ర సమూహాలు ఏర్పడుతున్నాయన్న సంగతి 1949లో మొదట కనుగొనబడింది. తరువాతి పరిశీలనల్లో అది నిజమేనని తేలింది.

ఈనక్షత్ర సమూహాలు ఏర్పడే విధానం, గగనసీమలో వుండే పదార్థం ఎక్కువ సాంద్రత నుండి తక్కువ సాంద్రత గలదిగా మారే విధానంతో సంబంధం కలిగివుందని అనుకోవలసి వస్తోంది.

ప్రొటోస్టార్ సిద్ధాంతం

నక్షత్ర నిర్మాణాన్ని గురించిన పైసిద్ధాంతం, మొట్టమొదట విక్టర్ అంబార్ట్ సుమియాన్ అనే సోవియట్ శాస్త్రజ్ఞునిచే ప్రవేశ పెట్టబడింది.

గత పదేళ్ళుగా ఈవ్యాసకర్త, అతని అనుచరులచే అది అభివృద్ధి చేయబడింది. ప్రొటోస్టార్స్‌తో ఏర్పడిన ఖగోళ పదార్థం యొక్క సాంద్రతవిడిపోవడంమూలముగానే నక్షత్ర సమూహాలు ఏర్పడుతున్నాయని వారి నమ్మకం.

కొత్తకొత్త నక్షత్ర సమూహాలు కనబడుతూ వుండడమే యీ నూతనసిద్ధాంతాన్ని బలపరుస్తోంది. ఇది ఇప్పుడు చాల మంది నమ్ముతున్న పాత సిద్ధాంతానికి విరుద్ధం.

ఈ కొత్త ప్రొటోస్టార్ సిద్ధాంతాన్ని సరిజూసుకోడం కోసం బైయురాకాన్ ఖగోళ పరిశీలనాలయం రెండురకాల పరిశోధనలను ఆరంభించింది.

గగనసీమలో అత్యధికసాంద్రత గల పదార్థం వుందని రుజువు చేయడానికి గలఆధారాలేమిటో తెలుసుకోడం ఒకటి. ఆ అత్యధిక సాంద్రత గల పదార్థం ఏయే రకాలుగా మారవచ్చును అని తెలుసుకోడం రెండవది.

ఇంతవరకు సాధించిన ఫలితాలు ఈకొత్త సిద్ధాంతాన్ని బలపరుస్తున్నాయి.

ఈప్రొటోస్టార్సు, ఆకారంలో చాలా చిన్నవిగాను, తక్కువ కాంతిగలవిగాను వుంటాయి గనుక వాటిని పరిశీలించడం చాలా కష్టమైన సమస్య లేమంటే వాటిని ఇదివర కెప్పుడో తెలుసుకుని వుండేవారు.

నక్షత్ర సమూహాలలో ఇటీవల కొత్తగా ఏర్పడిన "పిల్ల" తారలు పైసిద్ధాంతాన్ని రుజువు చేయడానికి చక్కని ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే వాటిలో ఇంకా మాతృసంబంధమైన ప్రొటోస్టెల్లార్ పదార్థపు అవశేషాలుండి వుండవచ్చు.

పరిశోధనలు తెల్పే మరొక విషయమేమంటే, వాటికాంతిలో మినుకు మినుకుమనే మార్పులు, వాటి ఉపరిభాగపు ఉష్ణోగ్రత పెరుగుతూ వుండడం వల్లగాని, ఆనక్షత్రాలు పెద్దవి అవుతూ వుండడం వల్లగాని సంభవించడంలేదని, అదేమిటో మనకింకా తెలియని దాని ఉపరి భాగపు పదార్థం నుంచి వెలువడుతోందని అనుకోవలసి వస్తోంది.

సాధారణంగా ఆకాంతివలయాలుగా వెలువడుతుంది. ఒక్కొక్కప్పుడు భగ్గుమనవచ్చు, లేదా ఈశక్తి ఎక్కడినుంచి వస్తోంది? అది నక్షత్రాల లోపలిభాగం నుంచే వస్తోంది. మండే తారలని చెప్పబడే వాటినుండి కొద్ది నిమిషాల కాలములో వెలువడే యీశక్తి కొన్ని కోట్ల హైడ్రోజన్ బాంబులు ఒకేసారి పేలిస్తే ఉత్పత్తి అయ్యే శక్తితో సమానం.

ఏమైనప్పటికీ, ఈమార్పు చెందే తారలనుండి అంత శక్తి ఎలా వెలువడుతోందో, మనకు తెలిసిన థెర్మోన్యూక్లియర్ సూత్రాలేవీ సమాధానం చెప్పలేకుండా వున్నాయి. ఎందుకంటే ఆశక్తి ఉత్పన్నమయ్యే తారల ఉపరిభాగపు ఉష్ణోగ్రత, అంత మార్పు రావడానికి తగినంతగా లేదు.

మరికొన్ని సాక్ష్యాలు

నక్షత్ర విధులను, పెద్దపెద్ద తారా సమూహాలను గూర్చి చేసిన పరిశోధనలు, నక్షత్ర మండలంలో అత్యధిక సాంద్రత గల్గిన పదార్థం వుందని తెల్పుతున్నాయి.

మనకు దగ్గరలోవున్న ఆండ్రోమెడా నెబ్యులా అనబడే నక్షత్ర సమూహం, నిరంతరం రకరకాల వాయు పదార్థాన్ని విడిచిపెడుతోందని రుజువైంది. మనముండే నక్షత్ర సముదాయం కూడ అదే పని చేస్తోంది.

ప్రతి నక్షత్ర సమూహమూ, దాని చరిత్రలో ఇంతవరకు విడిచిపెట్టిన ఆవాయు పదార్థం ఇప్పటికి కొన్నికోట్ల సోలార్ కోల ప్రమాణాలు అయివుండాలి.

ఈవాయు పదార్థాన్ని విడిచిపెట్టే మూల పదార్థం ఎంత చిన్నదిగా వుంటుందంటే, అత్యంత అధునాతనమైన దూరదర్శిని కూడ దాని నిర్మాణం ఏమిటో తెలుపలేక పోతోంది.

దీనికి మనమిచ్చే సమాధానమేమిటి? మనం చెప్పగల్గిన దల్లా ఒక్కటే. నక్షత్ర సమూహానికి చెందిన మూల పదార్థంలో వుండే భౌతిక పరిస్థితులు, ఇతర కాస్మిక్ పదార్థాలకు పూర్తిగా భిన్నముగా వున్నాయి. ముఖ్యంగా దాని సాంద్రత చాలా ఎక్కువగా వుండి వుండాలి.

శక్తిమంతమైన రేడియో తరంగాలను, కాంతిని విడుదల చేస్తూవుండే రేడియో నక్షత్ర సమూహం అనబడేదికూడ, ఈ ప్రొటోస్టెల్లార్ సిద్ధాంతాన్ని బలపర్చడానికి తగిన అవకాశాన్ని కలిగిస్తోంది. ఒక పదేళ్ళక్రితం వరకూ ఈ రేడియో నక్షత్ర సమూహం అనేది, నక్షత్ర సమూహాలు ఒకదాని కొకటి కొట్టుకొనడం వల్ల ఏర్పడుతుందని విశ్వసించబడేది.

కాని, బైయురాకాన్ నక్షత్ర పరిశీలనాలయం వారు రేడియో నక్షత్ర సమూహంలో మూలపదార్థం శిథిలమవుతూ వుండడంవల్ల యీరేడియో కిరణాలు వెలువడుతున్నాయని రుజువు చేశారు.

ఈకొత్త భావన ఇంకా అనేక నూతన పరిశోధనలకు దారి తీస్తోంది. దీన్నినాకు అంతా అంగీకరిస్తున్నారు కూడ.

హైపెరాన్లు

సామాన్యంగా ప్రకృతిలో అత్యంత సాంద్రతగల పదార్థాలున్నాయా? నక్షత్ర మండలంలో తెల్లమరుగుజ్జులు అనబడే తారలు అలాంటి నిర్మాణంగలవేనని తెలుసుకొన బడింది.

వాటి సాంద్రత ఎంత ఎక్కువంటే, ఒక ఘనపు సెంటీమీటరులో కొన్ని టన్నుల పదార్థం వుంటుంది. ఈతెల్ల మరుగుజ్జు తారలు, ప్రధానముగా ఊదించిపోతున్న వాయు సదారంనుంచి ఏర్పడతాయి.

ఈ "ఊదించి పోతున్న" వాయువులో వున్న రేణువుల సాంద్రత, మామూలు అణుసాంద్రతను మించి వుంటుంది. ఒక ఘనపు సెంటీమీటరులో కొన్ని కోట్లటన్నుల రేణువులుంటాయి, వాటిని హైపెరాన్లు అంటారు.

ఆ వాయు పదార్థంయొక్క సాంద్రత తగినంత ఎక్కువగా వుంటే, దానిలో ఈహైపెరానులు ప్రొటానులు, న్యూట్రానులకంటె అధిక సంఖ్యలో వుంటాయి.

మన భూమిమీది వాతావరణంలో అయితే ఈహైపెరాన్ అణువులు ఎక్కువకాలం జీవించవు అత్యధిక సాంద్రతగల వాయు పదార్థంలోనే అవి నిలకడగా వుండి వుండాలి.

ఈ సిద్ధాంత పరిశోధనలన్నీ, అత్యంత సాంద్రతగల నక్షత్రాలలోప్రధానంగా ఈహైపెరానులే వుండి వుండాలని శాస్త్రజ్ఞులను నమ్మిస్తున్నాయి. దీన్నిబట్టి మామూలు అణుసాంద్రత కంటె అత్యధిక సాంద్రత గల్గిన హైపెరాన్ నక్షత్రాలు వుండి వుండాలి.

-లడ్విగ్ మీర్జొయాన్

మానవుని జీవితం: ప్రకృతి నిర్ణయించిన బృహత్ కార్యక్రమం

ప్రొఫెసర్ అయెనోవ్ సోవియట్ వైద్యశాస్త్ర అకాడమీ సభ్యులు, ప్రముఖ శస్త్రవైద్యులు. గుండెకాయకు, ఊపిరితిత్తులకు ఆయనచేసిన అద్భుతమైన శస్త్రచికిత్సలకు లెనిన్ బహుమతి వచ్చింది.

మనిషినిగురించి యంత్రశాస్త్రం ఏమిచెప్పగలదు?

మానవ శరీరం చాలాచిక్కైన యంత్రము. అది, పరిసరాలకు దానంతటదే అలవాటుపడే లక్షణం గలది. అది ఒక స్పష్టమయినకార్యక్రమాన్ని అనుసరిస్తుంది. మానవ శరీరపు అభివృద్ధి క్రమంతాదాని పిండోత్పత్తి దశలోనే నిర్ణయించబడి వుంటుంది.

ఏనిమిషంలో ఏమార్పుచెందాలి అనే వివరంతోసహా అది నిర్ణయింపబడి వుంటుంది. ఆకార్యక్రమాన్ని అనుసరించే 9 నెలలలో మనిషి భూమిపైకి వస్తాడు. జన్మించినది మొదలు మరోకార్యక్రమం ఆరంభమవుతుంది. వృద్ధుడయేవరకూ కార్యక్రమాలు అలాగే సాగుతూ వుంటాయి.

అయితే మనిషి జీవితములో అలాంటి కార్యక్రమాలు ఎన్నివుంటాయని అడగవచ్చు.

అవి చాలానే వున్నాయి, కాని ఆనిర్ణీత కార్యక్రమాల్లో వచ్చే మార్పులు తక్కువగానేవుంటాయి.

మానవజీవిత కార్యక్రమాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అందులో ఒకటి పనులక్షణంగల కార్యక్రమమని చెప్పవచ్చు. ప్రమాదంనుంచి రక్షించుకోవాలనే సహజలక్షణం దానికిచెందినదే. అది శరీర ధాతువులలోనే వుంటుంది.

మానవుణ్ణి పశులక్షణమునుంచి వేరుచేసేవిసాంఘిక కార్యక్రమాలు. అవే చాలావరకు అతనిప్రవర్తనను నడుపుతూవుంటాయి. ఈ కార్యక్రమాలు సంఖ్యలో ఎక్కువగా వుంటాయి. శరీరధాతువుగా ఏర్పడి వుండవు. సమాజమే ఆకార్యక్రమాలను మానవుని మెదడులో ప్రవేశపెడుతుంది.

తల్లి గర్భములోవుండగా జరిగే అభివృద్ధి విషయములో ఈకార్యక్రమాలు కొంచెం కఠినముగావుండవచ్చు. తల్లిగర్భమునుంచి బయటపడిన తరువాత మానవుడు సమయోచితమయిన కార్యక్రమాన్ని అనుసరించి అభివృద్ధి అవుతాడు.

బృహత్ కార్యక్రమం

పశులక్షణసంబంధమయిన, సాంఘిక సంబంధమయిన అనేక కార్యక్రమాలలో నిండిన బృహత్ కార్యక్రమమే మానవుని జీవితం. అతనివ్యక్తిత్వం అనంతముకాదు. నిజానికతని ప్రవర్తన ఉష్ణ, వాతం, పిత్తం, శ్లేష్మం మొదలయిన ప్రకోపాలకు తలఒగ్గుకుంది.

దానినిబట్టి, మానవుడు ఆరోగ్యముగావున్నాడంటే అతడు ప్రకృతి నిర్ణయించిన కార్యక్రమాన్నుంచి దూరం కాకడంలేదన్నమాట.

అతనికి సుస్తీ చేసినదంటే. కొన్ని అసాధారణకారణాలమూలముగా ఆకార్యక్రమం తప్పిందన్నమాట. అది మైక్రోబ్స్‌లాంటి సూక్ష్మక్రిముల మూలముగా కావచ్చు.

శరీర ప్రధాన కార్యక్రమాలలో ఇలాంటి అవాంతరాలు రావచ్చునని ప్రకృతిముందుగానే గ్రహించింది. అందుకనే అటువంటి సందర్భాలలో ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని సిద్ధంచేసేవుంచింది.

ఉదాహరణకు. వేలుతెగిందనుకోండి, కొద్దిసేపట్లోనే ఆగాయం దగ్గర రక్తం గడ్డకట్టడం ప్రారంభిస్తుంది. రక్తస్రావాన్ని ఆపివేస్తుంది.

ఇప్పుడొక సందేహం రావచ్చు. శరీరానికి ఇలాంటి ప్రత్యామ్నాయ కార్యక్రమాలు కూడ సిద్ధంగానే వుంటే మనిషిరోగాలవల్ల ఎందుకు చనిపోతున్నాడు? దానికి ఒకటే సమాధానం. ఈప్రత్యామ్నాయ కార్యక్రమాలు కూడా నిరోధించలేని అసాధారణ లక్షణాలుఆవ్యాధిలో వుండి వుండాలి.

ఇంజనీరింగులో కూడా మనకు ఇలాంటి ఉదాహరణలుకనిపిస్తాయి. ఆటోమేటిక్ యంత్రవిధానమే వుందనుకోండి. అది ఎంతపరిపూర్ణమైనదైనా చిన్నచిన్న లోపాలన్నీ పేరుకుని దానిపనికి నిరోధంకలిగించవచ్చు. అలాగే మానవశరీర మనేయంత్రం చేసేపనిలో కూడ చిన్న చిన్న లోపాలు పేరుకుని దాని మామూలు కార్యక్రమాన్నికుంటువడజేయవచ్చు.

వృద్ధాప్యం ఎలావస్తుంది

"వృద్ధుడయేవరకు" మానవుడు నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి అభివృద్ధి అవుతాడని అంటున్నారు. అది నిజమే. ఎందుచేతనంటే వృద్ధాప్యం అనేది శరీర కార్యక్రమంలో లేదు. నిజానికి ఆకార్యక్రమము ప్రకారము శరీరం నిత్యయౌవనంగానే వుండాలి.

(చివరి పేజీ చూడుడు)

దసరా, దీపావళి పండుగల సందర్భంగా జాణాసంచా దుకాణాల ఏర్పాటుకై

ప్లాట్ల వేలం

వచ్చే దసరా, దీపావళి పండుగల సందర్భంగా జాణాసంచా దుకాణాలను నెలకొల్పుకోవడానికి పుతిలీబావులి పోలీసు స్టేషను వెనుక వున్న ప్రభుత్వానికి చెందిన భూమిని 16-10-63 తేదీనుంచి 30-11-63 తేదీవరకు 1½ నెలలపాటు తాత్కాలికంగా కౌలుకు ఇచ్చేందుకు వ. వ. శాఖ మెడికల్ కాలేజీ సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజినీరు 1963 అక్టోబర్ 12వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం జరుపుతారని ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయ బడుతున్నది. వేలం షరతులు దిగువ పేర్కొనబడినవి:-

1. హైదరాబాదులోని వ. వ. శాఖ భవనాల డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు డిపాజిటుగా రూ. 250/ల మొత్తం చెల్లించడంతో పాటుగా వేలంలో నెగ్గినవ్యక్తి వేలంపాట మేరకు మొత్తాన్ని డిపాజిటుచేసి కౌలు ఒప్పందం కుదుర్చుకోవాలి.

2. ఈ భూమి 20 ప్లాట్ల క్రింద విభజించబడుతుంది.

3. స్థలం ప్లాను వివరములను, కౌలుకు సంబంధించిన పూర్తి షరతులను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంనుంచి ఆఫీసు పనిచేసే ఏ రోజునైనా ఉదయం 10-30 గంటలు-సాయంత్రం 5 గంటల మధ్య ఎప్పుడైనా తెలుసుకోవచ్చు.

(సం.) (పి. గోపాలరెడ్డి)

అసిస్టెంట్ ఇంజనీరు, వ. వ. శాఖ

వైద్య కళాశాల సబ్ డివిజను,

హైద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్

ప్రకటన నెం. (14) 1963-64

ప్రాసిక్యూటింగ్ పోస్టు ప్రీ యూనివర్సిటీ కోర్సులకు 300 స్కాలర్ షిప్పులు మరియు ప్రాసిక్యూటింగ్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు 100 స్కాలర్ షిప్పుల పొందుటకు త్వరలో నిర్వహించబడనున్న పోటీపరీక్షకు ప్రవేశమునకు దరఖాస్తులు 5-11-63 సా॥ 5-00 గం. వరకు కోరబడుచున్నవి. ఈ స్కాలర్ షిప్పులలో ప్రతివర్గమునకు 50 చొప్పున, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి బయటి రాష్ట్రములోని సంస్థలలో చదువుచున్న విద్యార్థులకు మరియు మిగిలినవి రాష్ట్రములోని సంస్థలలో చదువుచున్న వారికి యివ్వబడును.

నోట్:- భారత ప్రభుత్వముచే ఏర్పరచబడిన సంస్థలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల పిల్లలకొఱకు నేషనల్ స్కాలర్ షిప్పు పథకం లేక మెరిట్ స్కాలర్ షిప్పుల పథకం క్రింద స్కాలర్ షిప్పు పొందుచున్న అభ్యర్థులు దరఖాస్తు పత్రములకు అనర్హులు.

విద్యాయోగ్యతలు:- తలిదండ్రులు / గార్డియన్‌ల ఆదాయం నెలకు రు. 300/- లకు మించకుండా వున్నట్టి అభ్యర్థులు మరియు మొదటి తరగతి లేక డివిజన్ లేక ప్రీ యూనివర్సిటీ కోర్సు లేక సమానమైన పరీక్ష (అనగా హెచ్. ఎస్. సి. (మల్టీపర్పస్) ఇంటర్ మీడియట్, ప్రీ మెడికల్, ప్రీ ఇంజనీరింగ్, ప్రీ వ్యవసాయిక కల్పన్, ప్రీ వెటరినరీ లేక ఏ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు) మరియు 1963 మార్చి ఏప్రిల్‌లో నిర్వహించబడే మొదటి డిగ్రీ పరీక్షలో మొదటి తరగతి లేక డివిజన్ లేని యెడల అగ్రిగేట్‌లో 60% మార్కులు పొందిన వారికి.

వయస్సు: 1963 జులై 1వ తేదీకి:-

(ఎ) ప్రీ యూనివర్సిటీ కోర్సు స్టాండర్డు పరీక్షకు 16 సంవత్సరములు నిండియు 18 సంవత్సరములలోపు

(బి) డిగ్రీ స్టాండర్డు పరీక్షకు 20 సంవత్సరములు నిండియు 25 సంవత్సరములలోపు వుండవలెను.

స్కాలర్ షిప్పుల రేట్లు:

	రాష్ట్రంలోని సంస్థలలో	బయటిరాష్ట్రపు సంస్థలలో
ఎ) పోస్టు ప్రీ యూనివర్సిటీకోర్సులకు	రు. 75 నెలకు	రు. 100 నెలకు
బి) పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు	రు. 100 నెలకు	రు. 125 నెలకు

పూర్తి వివరములు, దరఖాస్తుఫారములను కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్, హైద్రాబాద్-దక్కన్ నుండి వ్రాతపూర్వకమైన దరఖాస్తుపైన పొందవచ్చును.

రిక్విజేషన్ వెంట 9"×4" స్వంత అడ్రసుగల కవరు 20 న. పైసా స్టాంపు కలిగి దానిపైన "మెరిట్ స్కాలర్ షిప్పుల పరీక్షలకు దరఖాస్తు ఫారం కొరకు" అని పేర్కొని ఆతపరచియు డవలెను. సరైన పద్ధతిలో లేని రిక్విజేషన్లు పరిశీలించబడవు.

శ్రీ త్యాగరాజ

"నౌకాచరిత్రం"

(సంగీత నృత్య నాటిక)

కుమారి కమల,

ఆమె బృందం

(రాధ, వాసంతి, లక్ష్మి, చంద్ర, షీల)

కృష్ణుడు, గోపికల కథగల చక్కటి సంగీత నృత్య ప్రదర్శన

నిర్వహణ: కమల

ప్రసిద్ధ నర్తకి లయకు, సుప్రసిద్ధ సంగీత దర్శకుని తాళానికి చక్కటి సమ్మేళనం

వరంగల్లు

అక్టోబరు 9వ తేదీన సాయంకాలం 7 గంటలకు సుబేదారి వద్దగల ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో ప్రదర్శించబడును.

రేట్లు: రూ. 10, 5, 3, 2.

11 వ తేదీన నిజామాబాదులో

13, 14 తేదీలలో హైద్రాబాదులోని రవీంద్రభారతిలో

—: జాతీయ రక్షణ నిధి :—

ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ సంఘం నిర్వహిస్తున్న ప్రదర్శన.

జాతిపితకు ఊరూరా తెలుగుజాతిజోహార్లు

మల్కాపూరు

మల్కాపూరు తా॥ తాండూరు కేంద్రి ప్రాథమిక పాఠశాలలో పుర ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గాంధీ జయంతి ఉత్సవం అతివైభవముగ జరుపుకున్నారు. ఉదయము ప్రార్థనతో ప్రభాత్ ఫేరి ఆరంభింపబడినది. గాంధీజి పటమును పుష్పమాలలచే అలంకరించి పబడి జాతీయనినాదములచే ఊరేగింపు జరుపబడినది. గ్రామ గాంధీ మందిరము వై శ్రీ వెంటారెడ్డి గ్రామ కాంగ్రెసు కార్యకర్త పతాకమును నెగురవేసిరి. తరువాత హరిజనవాడలో ప్రవేశించి పబడి పారిశుద్ధ్య కార్యక్రమములు చేపట్టబడెను. హరిజన విద్యార్థులకు స్నానము చేయించి సబ్బు పుస్తకములు ఇచ్చిన బట్టలు, పలకలను బహూకరించి పబడెను. గ్రామ నవ యువక సంఘమును ఎన్నికలు జరిపి శ్రీరామరెడ్డి అధ్యక్షులుగ ఎన్నుకొనబడెను. ఈ సంఘము తరపున "గాంధీ క్లబ్" మరియు ఒక "జనత గ్రంథాలయము" స్థాపించబడెను. విద్యార్థులకు విద్యాలు, వ్యాసాలు పోటీలు జరుపబడెను. శ్రీ బస్వరాజు ఉ॥ సం॥ అధ్యక్షతలో గ్రామ సభ ఏర్పాటు గావింపబడెను. ఈ సభలో మహాత్మా గాంధీజీ జీవిత చరిత్ర వారి ఆశయములు ఉపదేశములను శ్రీ గజలప్ప స్టోన్ కంపెని ఆధ్యాపకులు మరియు ఎమ్. వీరప్ప సం॥ ఉ॥ లును, కె. చంద్రప్ప ప్ర॥ ఉ॥ లు కేంద్ర పాఠశాల తదితరులు ప్రసంగించిరి. శ్రీ నారాయణ రావు ప్రశంసతి అభివందనములు తెలిపిరి.

మల్లేపల్లి

జె. బి. ఎస్, మల్లేపల్లి పంచాయతి సమితి సరాశిపేట పాఠశాలలో ఉదయం ప్రభాత్ ఫేరి గావింప బడినది. అ తర్వాత బాలురు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రముఖులు శ్రమదానము పంచాయతీ బోలువద్ద చేశారు. ఉ॥ 8 గంటలనుండి 9 గంటల వరకు సూత్రయజ్ఞము జరుపబడినది. శ్రీ మహబూబ్ అలీఖాన్ అధ్యక్షతన జరిపింపబడినది. తర్వాత శ్రీ వీరారెడ్డి వివేకానందుని జీవిత చరిత్ర ప్రవచనం గావించి పబడినది. తర్వాత పాఠశాల విద్యార్థులు తెలుగు పండితుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తి వేదాంతాచార్య కవిని ధోవతులు శాల్వాలతో సన్మానించిరి. శ్రీ ముకుందంనర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన యీ గోష్ఠిలో శ్రీ బి. అచ్యుతరాజు కవి జీవిత విశేషములను వివరించిరి.

తరువాత ఆచార్యులు పూర్వవిద్యార్థులు జరిపిన గౌరవమునకు ప్రేమపూర్వకాశీః కృతజ్ఞతలను తెలిపి తమ రచనలు పదివి విన్పించారు.

శ్రీ రాజేశ్వరరావు, శ్రీ పి.ఎల్. నర్సింహారావు శ్రీ బి. అచ్యుతరాజు అప్పుడు పఠింపబడిన సాహిత్యదర్శనము, గోదాదేవి కల్యాణితీత, వైనాదురంతరంపై ప్రబోధంగా వ్రాసిన పద్యాలను గూర్చి వానిలోని శిల్పవర్ణనా సౌందర్యాన్ని గూర్చి కవిగారి శైలినిగూర్చి వివరించిరి. అధ్యక్షుల ఉపన్యాసకుల వాదములను బలపరిచిరి. మూడుగంటలు కొనసాగినసమావేశము కార్యనిర్వాహకులగుచిరంజీవి విఠల్, జి.వి. కృష్ణమూర్తి విద్యార్థుల కృతజ్ఞతలతో ముగిసినది.

సదాశివపేట

కేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులు-ఉపాధ్యాయులు ప్రభాతఫేరీ, శ్రమదానము చేసిరి. 9 గంటలకు బి. డి. ఓ. సమితిసభ్యులు శ్రీ బి.హనుమంతప్ప, రిటైర్డు తాసీల్ దారు శ్రీ భీమరావు పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామారావులు ఉపన్యసించిరి. అధ్యక్షులవారు హరిజన బాలబాలికలకు బహుమతులు, హరిజన విద్యార్థులకు పలకలు, బలపములు పంచిపెట్టిరి. కోసిగి పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సుబ్బుస్వామి వందన సమర్పణ గావించిరి. జనగణమనతో కార్యక్రమము ముగిసెను. రాత్రి చలనచిత్ర ప్రదర్శనము యేర్పాటు చేయబడెను.

ముస్తాబాద

స్థానికోన్నత పాఠశాలావరణలో సహయోపాధ్యాయులు శ్రీ రాజేశ్వరరావు జేసిక్ ప్రార్థనతోనుత్సవ మారంభమైనది. తరువాతసహాయోపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ వాహబు ఖురాను ప్రార్థనజేసి సరళ భాషలో వివరించిరి. శ్రీ.నచ.వేదాంతాచార్యులు సం.ఉ. భగవద్గీతను పఠించి జేసిక్ ప్రార్థనలోని వేదవాక్యములను, గీతాసారమును తేటతెల్లముగా వివరించిరి. కొంతసేపు విద్యార్థులు మౌనముగా కూర్చుండి సూత్రయజ్ఞము గావించిరి. సామూహిక రామభజనానంతరము ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. నాగభూషణము అధ్యక్షతన బహిరంగ సమావేశ మేర్పరచబడినది. విద్యార్థులును, ఉపాధ్యాయులును మహాత్ముని జీవిత విశేషములను గురించి యువదేశాత్మకముగాన పన్యసించిరి. పాఠశాలా పరిసరముల బాగుచేయుట త్రవ్వుట మొదలగు శ్రమదాన కార్యక్రమమును విద్యార్థులుత్సాహముతో నొనరించిరి సమావేశకులకృతజ్ఞతలతో కార్యక్రమము ముగిసినది.

సాయంకాలం పాఠశాలలో కవి సన్మాన సమావేశము జరిగినది. పుర ప్రముఖులు, ప్రభుత్వోద్యోగులు, విద్యారులు, పూర్వ విద్యార్థు లెల్లరు పాల్గొనిన యీ సమావేశంలో పాఠశాలా విద్యార్థులు తెలుగు పండితుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తి వేదాంతాచార్య కవిని ధోవతులు శాల్వాలతో సన్మానించిరి. శ్రీ ముకుందంనర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన యీ గోష్ఠిలో శ్రీ బి. అచ్యుతరాజు కవి జీవిత విశేషములను వివరించిరి.

తరువాత ఆచార్యులు పూర్వవిద్యార్థులు జరిపిన గౌరవమునకు ప్రేమపూర్వకాశీః కృతజ్ఞతలను తెలిపి తమ రచనలు పదివి విన్పించారు.

శ్రీ రాజేశ్వరరావు, శ్రీ పి.ఎల్. నర్సింహారావు శ్రీ బి. అచ్యుతరాజు అప్పుడు పఠింపబడిన సాహిత్యదర్శనము, గోదాదేవి కల్యాణితీత, వైనాదురంతరంపై ప్రబోధంగా వ్రాసిన పద్యాలను గూర్చి వానిలోని శిల్పవర్ణనా సౌందర్యాన్ని గూర్చి కవిగారి శైలినిగూర్చి వివరించిరి. అధ్యక్షుల ఉపన్యాసకుల వాదములను బలపరిచిరి. మూడుగంటలు కొనసాగినసమావేశము కార్యనిర్వాహకులగుచిరంజీవి విఠల్, జి.వి. కృష్ణమూర్తి విద్యార్థుల కృతజ్ఞతలతో ముగిసినది.

సదాశివపేట

కేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులు-ఉపాధ్యాయులు ప్రభాతఫేరీ, శ్రమదానము చేసిరి. 9 గంటలకు బి. డి. ఓ. సమితిసభ్యులు శ్రీ బి.హనుమంతప్ప, రిటైర్డు తాసీల్ దారు శ్రీ భీమరావు పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామారావులు ఉపన్యసించిరి. అధ్యక్షులవారు హరిజన బాలబాలికలకు బహుమతులు, హరిజన విద్యార్థులకు పలకలు, బలపములు పంచిపెట్టిరి. కోసిగి పంచాయతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సుబ్బుస్వామి వందన సమర్పణ గావించిరి. జనగణమనతో కార్యక్రమము ముగిసెను. రాత్రి చలనచిత్ర ప్రదర్శనము యేర్పాటు చేయబడెను.

ముస్తాబాద

స్థానికోన్నత పాఠశాలావరణలో సహయోపాధ్యాయులు శ్రీ రాజేశ్వరరావు జేసిక్ ప్రార్థనతోనుత్సవ మారంభమైనది. తరువాతసహాయోపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ వాహబు ఖురాను ప్రార్థనజేసి సరళ భాషలో వివరించిరి. శ్రీ.నచ.వేదాంతాచార్యులు సం.ఉ. భగవద్గీతను పఠించి జేసిక్ ప్రార్థనలోని వేదవాక్యములను, గీతాసారమును తేటతెల్లముగా వివరించిరి. కొంతసేపు విద్యార్థులు మౌనముగా కూర్చుండి సూత్రయజ్ఞము గావించిరి. సామూహిక రామభజనానంతరము ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. నాగభూషణము అధ్యక్షతన బహిరంగ సమావేశ మేర్పరచబడినది. విద్యార్థులును, ఉపాధ్యాయులును మహాత్ముని జీవిత విశేషములను గురించి యువదేశాత్మకముగాన పన్యసించిరి. పాఠశాలా పరిసరముల బాగుచేయుట త్రవ్వుట మొదలగు శ్రమదాన కార్యక్రమమును విద్యార్థులుత్సాహముతో నొనరించిరి సమావేశకులకృతజ్ఞతలతో కార్యక్రమము ముగిసినది.

బాలానంద సంఘం

ఆంధ్రబాలానంద సంఘము గాంధీ జయంతినాటి ఉదయము "శుచి-శుభ్రత" అను విషయముపై బాలలకు వ్యాసరచన పోటీ జరిపారు. సాయంత్రము సభకు శ్రీమతి కె. సుగుణమణి అధ్యక్షత వహించారు. "అక్కయ్య" స్వాగతం చెప్పారు. కుమారి ఏ విజయలక్ష్మి గాంధీ జీవిత ఆదర్శాల గురించి ఉపన్యసించారు. చిరంజీవులుసత్యమూర్తి, అమృతవల్లి, రామగోపాల్, జ్యోతిర్మయ్య,విజయలక్ష్మి గూడా మాట్లాడారు. వ్యాసరచన పోటీలలో చి.పి.వి. సులోచన, పి.వి. కామేశ్వరి, వి. రమణమూర్తి, కె. హైమావతి, పి. వత్సల, ఇ. వి. రమణలకు బహుమతులు లభించాయి. కుమారి తాడేపల్లి జయలక్ష్మి బాలికలచేత కోలాట ప్రదర్శనము చేయించారు.

అచ్చంపేట

మహబూబ్‌నగరు జిల్లా అచ్చంపేటలో గాంధీ జయంతి అతివైభవముగా జరుపబడెను. సర్వోదయ కేంద్ర కార్యకర్తలు, మునిసిపాల్టీ, పంచాయతీ సమితి మరియు ఇతర కార్యాలయముల ఉద్యోగస్థులు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ నాటి కార్యక్రమముతోపాల్గొనిరి హరిజన వాడలో "శ్రమదానం" గావించబడెను.

స్థానిక జూనియరు జేసిక్ ప్రాథమిక పాఠశాలలో "సూత్రయజ్ఞ" కార్యక్రమము విజయవంతముగా జరుపబడెను. మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కూడ ఈ ఉత్సవమును జరిపిరి.

అప్పారావుపేట సంత

ఖమ్మం, అక్టోబరు 7

ప్రభుత్వ ఉపకార్యదర్శి శ్రీ సయ్యద్ హాషిమ్‌అలీఖాన్ అప్పారావుపేటలో ప్రతివారం జరిగే సంతకు హాజరయి అక్కడి కార్యకలాపాలను చూశారు.

గవర్నర్ శ్రీనగేశ్ 14 వ క్షయవ్యాధి నివారణోద్యమపు చీట్ల అమ్మకానికి 5వ తేదీన సుల్తాన్ బజార్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

(మూడవ పేజీ తరువాయి)

అయినా మానవునికి వృద్ధాప్యం దాపురిస్తోంది. అది మానవుని ప్రధాన కార్యకలాపాలలో ఉపసరుకుగా తయారవుతోంది. నిజానికి పసయంత్రమయినాసరే పనిమొదలు పెట్టిన దగ్గరనుంచీ పొరపాట్లు వస్తూనే వుంటాయి. చాలావరకు అవి చిన్నపొరపాట్లేకావచ్చు, కాని అవి పేరుకుంటాయి. కార్యక్రమం కుంటుపడుతూ వస్తుంది. అదే వృద్ధాప్యం.

కార్యక్రమంలో లేకపోయినా వృద్ధాప్యం తప్పదు.ఎందుచేతనంటే లోపరహితమైన శరీరాన్ని మనం నిర్మించలేం. కాని దానికి పేరొక మార్గంవుంది.

మనిషి ఆయుర్దాయాన్ని తగినంతగా పొడిగించుకోవచ్చు. ఇది చేయ గల్గాలంటే శరీరములోకి వృద్ధాప్యము ఎలా ప్రవేశిస్తోందో పూర్తిగా పరిశోధించాలి. దానిలో వుండే రసాయినిక లక్షణాలేమిటో తెలుసుకోవాలి.

అదితెలిస్తే దాన్ని సరిదిద్దుకునే కార్యక్రమం ఏమిటో నిర్ణయించుకోవచ్చు. స్కెవిరోసిస్ వచ్చినపు శరీరంనుంచి కొలెస్టిరోల్‌ను ఉపసంహరించే విధానం ఆచరణ యోగ్యమైనదిగా తోస్తుంది.

ఈ ఒక్క పనివల్లనే మానవుడు కొన్ని సంవత్సరాలు ఎక్కువజీవించవచ్చు. శస్త్రచికిత్సలలాంటి అత్యవసర పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా పనిచేసే గుండెకాయ, వూపిరితిత్తులు, మూత్రపిండాలు తయారు చేయబడ్డాయి.

అవి సమర్థంగానే పని చేస్తున్నాయికూడా. భవిష్యత్తులో,అత్యవసర పరిస్థితులలోనేగాక, శాశ్వతంగా కూడా ఈకృత్రిమ శరీర భాగాలను తగిలించుకుని మనిషి మామూలుగానే బ్రతికేటట్లుచేయడం అసంభవంకాదనిపిస్తోంది.

చెడిపోయిన అవయవాలకు బదులు మంచి అవయవాలనుతెచ్చి శరీరానికి అతుకుపెట్టడం అసంభవమని చెప్పడానికివీలులేదు.ఇందులో వున్న పెద్దకష్టమల్లా కేంద్ర నాడీ మండలం విషయంలోనే, మానవునిలోనరాలకు సంబంధించిన కణాలు ఒకసారే నిర్మింపబడతాయి.

ఇతర అవయవాలలోని కణాలలాగ అవి అభివృద్ధి అవవు. క్రమేణా అరిగి, పోతూ, ముసలి వవుతూ వుంటాయి. అవి తరిగిపోయినప్పుడు మానసిక బలహీనత వస్తుంది. అందుచేత జీవితాన్ని పొడిగించడ మనేది కొన్ని హద్దులకు లోబడి చేయడమే సమంజసం.

కృత్రిమ మెదడు

యంత్రశాస్త్ర నిపుణులు నిర్మించిన కృత్రిమమెదడును చూస్తూంటే కొంత ఆశ జనిస్తుంది. అలాంటి కృత్రిమ మెదడును తెచ్చి మనిషికున్న అసలు మెదడుకు జోడిస్తే, కొంతకాలం ఆ రెండూ సమాంతరంగా పనిచేస్తే, అప్పుడు కృత్రిమ మెదడు అసలు మెదడు యొక్క అలవాట్లను, అభిరుచులను స్వీకరిస్తుంది. ఆ తరువాత బలహీనపడిన అసలు మెదడును వేరు చేస్తే మనిషి కృత్రిమ మెదడుతో నే బ్రతుకు తాడు,

ఆయుర్వేద బోర్డు నూతన సభ్యులకు ఘనసన్మానం

సికింద్రాబాద్, అక్టో 7

ఆయుర్వేదాచార్య, శతావధాని, పండిత, వి. టి.వి. రామానుజస్వామికి, ఆయుర్వేదాలంకార ప్రద్యుమ్నాచార్యులకు, ఆయుర్వేద విద్వాన్ బి. లక్ష్మణాచార్యులకు సికింద్రాబాదులో హైదరుబస్తీయందు శ్రీ రామాలయ ఆవరణములో ఘనముగా సన్మానము జరిగినది. సభకు స్థానికముగా నున్న ఆయుర్వేద విద్యాభిమానులు, ఉత్సాహవంతులయిన యువకులు విచ్చేశారు. సభకు శ్రీ వారణాసి వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరము ఆయుర్వేద వైద్య విద్వాన్ శ్రీ రాఘవాచార్యులు సభికులకు పై ఆయుర్వేద విద్వాంసులను పరిచయం చేశారు.

వారు నూతనముగా ఆయుర్వేద బోర్డులో సభ్యులుగానయిన సందర్భమును పురస్కరించుకొని సన్మానము యేర్పాటుచేశామని, ఇటువంటి సమర్థులను, ప్రజ్ఞావంతులను, అనుభవశాలురను బోర్డులో సభ్యులుగా చేర్చి ప్రభుత్వము తన కనీస ధర్మముపైనా నెరవేర్చుకొన్నదన్నారు. గ్రామీణ వైద్య ప్రాక్టీషనర్ల దుస్థితిని వివరిస్తూ దానిని బాగుపరచేందుకు ప్రయత్నిస్తారని, దీనిని ప్రభుత్వదృష్టికి తీసుకవస్తారని నమ్ముతున్నామని యన్నారు. శ్రీ యం. కృష్ణమాచార్యులు, శ్రీ శ్రీనివాసాచార్యులు, శ్రీ ఎ.ఎస్.రామచంద్రారావు ప్రసంగించారు.

సన్మానము జరిగిన తదుపరి శ్రీ లక్ష్మణాచార్యులు, శ్రీ ప్రద్యుమ్నాచార్యులు, శ్రీ రామానుజస్వామి ప్రసంగించారు. ఆనువంశికంగా వైద్యంఉన్నా తాను ఆయుర్వేద వైద్యులుగా అనుకోకుండా జీవితంలో ఎలా ప్రవేశించారో శ్రీరామానుజస్వామి చెప్పారు. తరువాత ప్రస్తుత ఆయుర్వేద వైద్యములోగల సాధక బాధకాలు వివరించారు. ఓషధీ సంగ్రహణములోని లోపాలు, ద్రవ్యపరిజ్ఞానములోగల కష్టాలను వివరించారు.

ప్రస్తుత ఆరోగ్య శాఖా మంత్రి ఆయుర్వేదమునందు అభిమానముగల వారని, ఆయుర్వేదాభివృద్ధికి తోడ్పడతారనే నమ్మకం ఉందని చెప్పారు. విజ్ఞాన సంబంధమయిన కళలన్నిటికి ఆయుర్వేదమునకు కలిగినబాధ ఉంటుందని. దీనినితొలగించాలని, ఈకళల ప్రాశస్త్యమును తీసివేయుటకు ఎవరి వశమూగాదని చెప్పారు.

దీనికి తోడు మనిషి అవయవాలలో కూడ కొన్ని అతికించబడినవి వున్నాయంటే, అప్పుడిక శరీరం లోని అసలు మనిషి మరణించి కొత్తవాడు వచ్చినటే అవుతుంది.

అయినా మనిషి మేధావి గానే బ్రతుకుతాడు, కాని అంతమాత్రంతో అమరత్వం సిద్ధించిందనలేము. తిరిగి ఎప్పటికో చిన్న చిన్న దోషాలు పేరుకుని మళ్ళీ శరీరాన్ని పనిచేయకుండా మూలపడేయ వచ్చు.

ఇప్పుడున్న వాస్తవ పరిస్థితిని బట్టి చూస్తే ఇదంతా కలలాగ తోస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే, వృద్ధాప్యం రాకుండా చేసేందుకు మంచి మందులను కనిపెట్టే వైజ్ఞానిక విధానాలు రూపొందుతున్నాయి.

ఎక్కువ కాలం జీవించాలంటే మానవుడు భౌతిక, రసాయినిక, యాంత్రిక శాస్త్ర అభివృద్ధి మీద ఆధార పడాలి, అవే కొత్త మందులను- రేపటి మందులకు-నిశ్చయంగా తోడ్పడతాయి.

అర్థికబలం, అంగబలం తగ్గినప్పుడు అల్లోపతిలాంటి ఇతర వైద్యవిధానాలు ముగిసినపుడు ఆయుర్వేదంమీద నైనా నమ్మకం గలిగి ఆయుర్వేద వైద్యుడిదగ్గరకు రోగులు చేరుతున్నారని చెప్పారు.

సిఫారసులు, వృథా డబ్బు ఖర్చులతో రిజిస్ట్రేషన్ పొందడముకన్నా కూలంకషమైన పాండిత్యము సంపాదించి ఆయుర్వేదాభివృద్ధి పొందించాలని ఉద్బోధించారు. అధ్యక్షులు ప్రసంగించిన తరువాత కె. ఎస్. శ్రీ జగన్నాథాచార్యుల వందన సమర్పణతో సభ జయప్రదముగా ముగిసినది.

తంతి తపాలా శాఖ

ఆంధ్రా సర్కిల్

దిగువ నుదాహరించిన ప్రకారం పోస్టాఫీసు రిటర్న్డ్ లెటర్ ఆఫీసులలో గుమస్తాలు మరియు ఆర్. ఎమ్. ఎస్. సార్టర్స్ (గుమస్తాలతో సహా) పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీలు అర్హులు. పదవులు శాశ్వాలికమైనవి. అయితే ఖాయపరుచబడవచ్చును లేక అనిశ్చయంగా కొనసాగించబడును. వేతనము: రు. 110-4-150-5-175- ఇబి- 6-250- ఇబి-7-240 మరియు కేంద్రప్రభుత్వ రేట్ల ప్రకారం మామూలు అలవెన్సులు గలవు. విద్యాయోగ్యతలు: యూనివర్సిటీ లేక బోర్డుచే నిర్వహించబడిన మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష వాటిలో తీసుకొన్న ఏ సబ్జెక్టు అయినను. 6 వ ఫారం లేక 11 వ తరగతి హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ స్కూల్ పరీక్షలు ప్యాసయిన అభ్యర్థులు యీ రిక్రూట్ మెంట్‌కు అనర్హులు. ఇంగ్లీషు సబ్జెక్టు లేకుండా మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసయిన అభ్యర్థులు కూడా రిక్రూట్ మెంటుకు అర్హులు. ఎన్నిక అయ్యేయెడల డిపార్టుమెంటు నిబంధనలు రెగ్యులేషన్స్ ప్రకారం గ్రేడులో ఖాయపరచేముందు ఇంగ్లీషులో నిర్వహించబడే పరీక్ష ప్యాసయి వుండవలెను.ప్రయస్సు:1-7-1668కు 18సం॥ పూర్తయి 28 సంవత్సరములలోపు వుండవలెను. నిమ్నజాతులు, కొండతరగతులకు 5 సంవత్సరముల గరిష్ఠ వయః పరిమితి సడలింపబడును. కొన్ని ఇతరవర్గములకు కూడా గరిష్ఠ వయః పరిమితిలో కొంత సడలింపుగలదు.

అభ్యర్థులకు సూచనలతో గల దరఖాస్తు ఫారములను ఈ సర్కిలోని హైదరాబాద్, జనరల్ పోస్టాఫీసు నుండి: ప్రధానమైన పోస్టాఫీసులు మరియు డిపార్టుమెంటల్ సబ్‌పోస్టాఫీసుల నుండి 31-10-1963 వరకు ఉచితంగా పొందవచ్చును. కోరబడిన సర్టిఫికెట్లు గలిగినట్టి పూర్తి చేయబడిన దరఖాస్తులను నేరుగా పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రాసర్కిల్, హైదరాబాద్-1 కి 5-11-63 వరకు అందజేయవలెను. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలద్వారా పంపే దరఖాస్తులు కూడా నిర్ణీత తేదీలోపున అందేయెడల అంగీకరించబడును. తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును. మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో ఉన్నతవిద్యలకొఱకు బోనస్ మార్కులు మరియు క్రీడారంగముల విద్యాయోగ్యతలు ద్వారా పొందే మార్కులు అగ్రిగేట్ శాతంపైన ఎన్నిక జరుపబడును.

ఎన్నికైన అభ్యర్థులు నియామకమునకు పూర్వం నిర్ణయించబడిన శిక్షణకు వెళ్ళవలసియుండును. మరియు శిక్షణ, నియామకమునకు పూర్వం సెక్యూరిటీ యివ్వవలెను.

ఖాళీల వివరములు

పదవి పేరు	యూనిట్ సంఖ్య	లభించే ఖాళీలు			
		జనరల్	షెడ్యూల్డ్ కులము	షెడ్యూల్డ్ తెగ	మొత్తం
పోస్టల్ డివిజన్లు:					
1. అనంతపూర్		1	1	-	2
2. కడప		-	-	3	3
3. చిత్తూర్		7	2	1	10
4. తూర్పుగోదావరి		2	-	-	2
5. హైదరాబాద్		23	5	5	33
6. కృష్ణా		12	-	1	13
7. కర్నూల్		-	3	-	3
8. మహబూబ్‌నగర్		11	11	5	27
9. నెల్లూరు		-	1	2	3
10. విశాఖపట్నం		9	1	2	12
11. శ్రీకాకుళం		14	7	2	23
12. విశాఖపట్నం		-	2	2	4
13. పశ్చిమ గోదావరి		7	3	1	11
14. వరంగల్		12	3	2	17
ఆర్. ఎమ్. ఎస్. డివిజన్					
1. 'వై' డివిజన్		53	11	7	71
2. 'జెడ్' డివిజన్		29	5	5	39
ఆర్. ఎల్. ఓ. యూనిట్					
1. ఆర్. ఎల్. ఓ. హైదరాబాద్		-	2	1	3

(నోటు: ఈ వివరములు మార్పునకు గురి కాగలవు.)

DA-XVII (459)/63.

జాతి ఐక్యతకొరకు జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి

ఖమ్మంలో జాతిపితకు శ్రద్ధాంజలి

ఖమ్మం, అక్టో 7

ఖమ్మం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారి పక్షంగా ఈ దిన స్థానిక వర్తక సంఘం భవనంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవం వైభవోపేతముగా జరుపబడింది. ఈ సభకు జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ అధ్యక్షత వహించారు.

లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ ఇటికాల నీలకంఠరావుఅతిథులకు, సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కలెక్టర్ తమ అధ్యక్షోపన్యాసంలో ఒక విశిష్ట వ్యక్తిత్వంచేత ప్రపంచ ప్రజలదృష్టి నాకర్షించిన మహాపురుషుని జయంతి ఉత్సవం జరుపుకొనుట జాతికి గర్వకారణమనీ, జాతీయ సమైక్యతకోసం గాంధీజీ తమ జీవితాన్ని త్యాగంచేశారనీ అన్నారు.

సభను ప్రారంభిస్తూ జిల్లా జడ్జి శ్రీ గోవిందరాజులునాయుడు ప్రసంగిస్తూ అపూర్వమైన దైవశక్తితో అవతరించిన మహామహుడు గాంధీజీఅన్నారు. భూతభవిష్యద్వర్తమానాలెరిగిన క్రాంత దర్శియని పేర్కొన్నారు.

శ్రీ గెల్లా కేశవరావు గాంధీజీతో తదు పరిచయాన్ని ఆయన ఆశ్రమ జీవితాన్ని గురించి వివరించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు తమ ప్రసంగములో గాంధీజీ విశ్వవిఖ్యాత మహాపురుషుడనీ ఆయన గుణగణాలను ప్రశంసిస్తూ ఉపన్యాసాలు చేసే కంటే ఆయన మహాబోధనలు వీలయినంతవరకు ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించడము మంచిదన్నారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ప్రసంగిస్తూ గాంధీజీ ఆదర్శం, సందేశాలు నేడు చాలావరకు విస్మరింపబడుతున్నాయనీ ఆయన ఉద్యమము కేవలము రాజకీయోద్యమమే కాదు. సమగ్ర మానవ సర్వతోముఖ జీవన సిద్ధాంతాన్ని ప్రవచించారనీ గాంధీజీ సూత్రాలే సంక్షుభిత మానవాళికి శరణ్యమని పేర్కొన్నారు.

లోకల్ లైబ్రరీ కార్యదర్శి శ్రీ కె. వాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉర్దూ కవి సమ్మేళనం

స్థానిక జియా ట్యుటోరియల్ కాలేజీ వారిపక్షాన అక్టోబరు 2 న గాంధీ జయంతి ఉత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఉర్దూ ముషాయిరా కార్యక్రమము నిర్వహించబడింది. ముషాయిరాకు రిటైర్డు డివిజనల్ ఆఫీసరు శ్రీ రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

కవులు శ్రీయుతులు అలీఅక్బర్ సాహెబ్ అక్బర్ నియాజ్ మొహమ్మద్ ఖాన్, అబ్దుల్ జబ్బార్. నరసింహారావు సాహసి షేక్ అహమ్మద్ షేక్ సికందర్ మొహసిన్, మెహదీహసిన్ ఖుతుబద్దీన్ ఖాన్ మొదలయిన వారు పాల్గొన్నారు.

శ్రీ హీరాలాల్ మోరియా కృతజ్ఞతలు తెలియజేశారు.

సవరణ

తేది 1-10-63 నాటి గోలకొండ పత్రికలో కామారెడ్డి ఉన్నిపారిశ్రామిక సంఘం వాటాధనము (8000) ఎనిమిది వేలు అని ప్రచురించబడినది. ఎనిమిది వేలు కాదు. (800) ఎనిమిదివందలు టాధనమని గమనించ ప్రార్థన.

క్రమశిక్షణాయుతమైన శీల నిర్మాణం

విద్యార్థులకు డాక్టరు బి. కె. నాయక్ హితవు

హైదరాబాద్, అక్టో 7

క్రమ పద్ధతిలో సమున్నతమైన వ్యక్తిత్వాన్ని రూపొందించుకొని, ఉత్తమఅలవాటును నిరంతరము అలవర్చుకుంటూ, క్రమశిక్షణను, శీలాన్ని పెంపొందించుకోవాలని డా॥ బి. కె. నాయక్ మదరిసియాఅలియా విద్యార్థులను ఉద్బోధించారు.

ఆరోగ్యవంతమైన శరీరాన్ని, మేధస్సునీ పెంచుకోవడానికి మంచి అలవాట్లుకలిగిఉండటం అత్యంతావశ్యకమని పేర్కొన్నారు. బాలలకు సంభవించే పెక్కు రోగాలను ప్రస్తావిస్తూ అట్టి వ్యాధులురాకుండా మధ్యమధ్యన తగు నిరోధకచర్యలను గైకొనాలని విద్యార్థులకు డాక్టరు నాయక్ హితవు చెప్పారు.

విద్యార్జనకాలంలో శారీరకముగా మానసికంగా, ఆధ్యాత్మికముగా సంపన్నులు కావడం విద్యార్థుల కర్తవ్యమని డాక్టరు నాయక్ నివరించారు. ఆ విధంగా సంపన్నులు అయిన మీదటనే వైభవోపేతమైన తమ దేశానికి ఉత్తమభావిపౌరులుగా ఋజువు పర్చుకోగలరని అన్నారు.

అ తకు ముందు ప్రధానోపాధ్యాయులు ప్రధాన అతిథిని విద్యార్థులకు పరిచయం చేశారు. విద్యార్థి కార్యదర్శి మాస్టర్ ఆర్. రూప్‌లాల్ విద్యార్థి కార్యక్రమాల నివేదిక చదివారు.

మాస్టర్ రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెల్పారు.

నేత సహకార స్పిన్నింగ్ మిల్లు ఉద్యోగుల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, అక్టో 7

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షతన నేత సహకార స్పిన్నింగ్ మిల్లు ఉద్యోగుల సంఘం తొలి వార్షిక సమావేశం ఇక్కడ జరిగింది. సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. పోచయ్య ఈ సమావేశంలో మాట్లాడుతూ పనివారలు సమైక్యంగా ఉండాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చెక్స్‌టైల్ లేబరు అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ డి. అచ్చయ్య కూడా ఈ సందర్భములో మాట్లాడారు.

1963-64 సంవత్సరానికి యూనియన్ పదాధికారులు: జి. సంజీవరెడ్డి, శ్రీమతి కుమారి ఆర్. పోచయ్య, ఎస్. పాండవ ప్రధాన కార్యదర్శి: ఎన్. దయానందము; కార్యదర్శులు: సయ్యద్ మొహినొద్దీన్, ఎస్. స్వామి; నిర్వాహక కార్యదర్శులు: పి. రామలింగం, జి. చెన్నయ్య, యం. సత్యయ్య, కోశాధికారి ఆర్. వెంకటేశం. మరో 12 మంది సభ్యులతో కూడుకొన్న సంఘం ఏర్పాటైనది.

ఖమ్మం, అక్టోబరు 7

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ప్రారంభించిన ఋణ సేకరణ నిధికి ఖమ్మం జిల్